# తానా పత్రిక

## Telugu Association of North America

Volume - 22 Issue - 5 February 2014

భారత చలనచిత్ర సీమలో ఒక ధ్రువతార

దాదాసాహెబ్ పాల్కే, పద్మవిభూషణ్ అవార్డుల గ్రహీత

'నటసామ్రాట్' డా॥ **అక్కినేని నాగేశ్వరరావు** గారికి



జననం:
సెప్టెంబర్ 20, 1924

మరణం:
జనవరి 22, 2014

అశ్రునివాళి

## *"Creating Equity For The Future"*
### *Since 1982*

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!

***My Heartiest Congratulations and Best Wishes to***

# TANA

***in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!***



***Chowdary 'Charlie' Yalamanchili***
***President***

**CNC INVESTMENTS** LTD LLP

**4420 FM 1960 West, Suite 224**
**Houston, TX 77068**
**(281) 444-1585 Phone**
**(281) 444-1538 Fax**
**www.cncinvestments.com**
**charliey@cncinvestments.com**

EQUAL HOUSING OPPORTUNITY

తానా పత్రిక
Telugu Association of North America
Volume-22 Issue-5
February 2014

దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

ప్రధాన సంపాదకులు/*Chief Editor*
డా. చౌదరి జంపాల
**Dr. Chowdary Jampala**

నిర్వాహక సంపాదకులు/*Executive Editor*
నారాయణస్వామి శంకగిరి
**Narayanaswamy Sankagiri**

సహాయ సంపాదకులు/*Associate Editor*
నవీన్ వాసిరెడ్డి
**Naveen Vasireddy** (India)

*Editor's contact information:*
**Narayanaswamy Sankagiri**
1872 Squirrel Valley Drive
Bloomfield Hills MI 48304
Phone: (248) 495 7629
Email: editor@tana.org

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



కొత్త సంవత్సరం వస్తూ అమెరికా అంతటా విపరీతమైన చలినీ, మంచునీ తీసుకొచ్చింది. ఇటువంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులలో అందరూ ఆరోగ్య సంరక్షణకై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మా పాఠకులందరూ ఈ గడ్డు శీతాకాలంలో ఎటువంటి ఇబ్బందుల పాలవకుండా, క్షేమంగా గడవాలని కోరుకుంటున్నాము. అన్ని సౌకర్యాలు ఉన్న మనకే ఇంత కష్టంగా ఉంటే సరైన వసతులు లేని బీద కుటుంబాల పరిస్థితి ఎంత దుర్భరమో కదా! ఈ అవసరాన్ని గుర్తించి తానా కేపిటల్ రీజియన్ నిర్వహణలో డీసీలో బీదపిల్లలకి చలికోట్ల పంపకం జరిగింది. ఈ సమయోచితమైన సహాయచర్య అభినందనీయం.

ఇద్దరు మహానటులను, తెలుగు సినిమా కీర్తిబావుటా ఎగరేసిన ఇద్దరు గొప్ప వ్యక్తులను ఈ జనవరిలో పోగొట్టుకున్నాం. నటీమణి అంజలీదేవి, పద్మవిభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు– ఇద్దరూ అసమాన ప్రతిభావంతులు, నటీనటులుగానే కాక, నిర్మాతలుగా, ఇంకా అనేక విధాల తెలుగు సినిమాకి ఎనలేని సేవచేశారు, తెలుగువారి మనసుల్లో చోటు చేసుకున్నారు. అందులోనూ ముఖ్యంగా అక్కినేనితో తానాకి తొలి రోజుల నుండీ సన్నిహిత అనుబంధం ఉన్నది. ఆయన 89వ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని 2012లో తానా ఆయనకి ఘనసన్మానం చేసి లైఫ్ టైం ఎఛీవ్‌మెంట్ అవార్డుని ఇచ్చింది. వీరిద్దరికీ ఈ సంచికలో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

తానా పత్రికని మళ్ళీ నెలనెలా వెలయించాలని సంకల్పించినప్పుడు, సంపాదకవర్గంగా మేము కొన్ని ప్రణాళికలు వేసుకున్నాము. మన తెలుగుయువత రచనలని మన పత్రికలో ప్రముఖంగా ప్రచురించాలనేది ఆ ప్రణాళికలలో ఒకటి, అతి ముఖ్యమైనది కూడా. గత కొద్ది మాసాలలో దీనికి అవసరమైన కృషి చేస్తూ వచ్చాము. ఆ కృషి ఇప్పుడు మంచి ఫలితాలని ఇస్తున్నదని ప్రకటించడానికి మాకు చాలా సంతోషంగా ఉన్నది. ఈ సంచికలో ఒకటి కాదు, రెండు కాదు, మూడు రచనలు మన తెలుగు యువతనించి వచ్చాయి. ఆ యువ రచయితలని అభినందిస్తూ పత్రిక పాఠకులందరికీ మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము. మీకు తెలిసిన యువతీ యువకులను ప్రోత్సహించండి తానా పత్రికకి రాయమని. ఏ టాపిక్ ఐనా సరే. ఎటువంటి ప్రక్రియ (కథ, కవిత, వ్యాసం, మ్యూజింగ్స్) అయినా సరే.

మార్చి నెలలో తలపెట్టిన *TANA Youth and Women* కాన్ఫరెన్సుకి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సంచికలో ఆ కార్యక్రమం వివరాలన్నీ ఉన్నాయి. తానా వెబ్ సైట్‌లో కూడా ఉన్నాయి. అన్నట్టు తానా వెబ్ సైట్ సరికొత్త ముస్తాబుతో ఆవిష్కరించబడింది – చూశారా? ఇప్పటిదాకా చూడకపోతే, ఇటో లుక్కెయ్యండి. *http://www.tana.org*

వచ్చే నెలలో అచ్చుపత్రికతో మళ్ళీ కలుసుకుందాం.

అంతవరకూ మీ,

నారాయణస్వామి
సంపాదకులు

# తానా పత్రిక


| | | | |
|---|---|---|---|
| సంపాదకీయం | | ... | 3 |
| తానా కార్యనిర్వాహక ఉపాధ్యక్షుని లేఖ | | ... | 5 |
| TANA Women's Day Flier | | ... | 6 |
| TANA Foundation Donation Form | | ... | 7 |
| అక్కినేనితో తానా జ్ఞాపకాలు | | ... | 9 |
| కవిత– ఓ బాటసారి... నిను మరువమోయీ! | – శ్యామసుందర్ కాట్రపాటి | ... | 11 |
| పెద్దకొడుకు వెళ్లిపోయాడు | | ... | 12 |
| మార్గదర్శికి నివాళి | – జంపాల చౌదరి | ... | 15 |
| అమెరికా కబుర్లు | | ... | 16 |
| అంతర్యామి – కర్మభూమి | – ఎర్రాప్రెగడ రామకృష్ణ | ... | 21 |
| తెలుగువారి సీతమ్మ 'అంజలీదేవి'కి నివాళి | | ... | 22 |
| Telugu Doc in Hollywood - Actress Sarayu Rao | | ... | 24 |
| I'll Take Football Any Day | - *Virinchi Kanneganti* | ... | 28 |
| కథ – మనం కలిసి చేద్దాం! | – మంథా భానుమతి | ... | 30 |
| Child-Employer Meeting | - *Bhavana Bhattiprolu* | ... | 34 |
| On ' Experience' | - *Hema Karunakaram* | ... | 38 |
| తిన్నడి శివభక్తి | – డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ | ... | 40 |
| Telugu Matrimonials - February 2014 | | ... | 42 |

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

**(A 501(c)(3) Certified Nonprofit Organization, Established in 1977**

***Our Mission***

**"To identify and address social, cultural and educational NEEDS of North America Telugu Community in particular and Telugu people in general"**

**Web: www.tana.org    email: info@tana.org**


*President*
**Mohan Nannapaneni**
(508) 612-6676; president@tana.org

*Executive Vice President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809; evp@tana.org

*Secretary*
**Satish Vemana**
(703) 731-8367; secretary@tana.org

*Treasurer*
**Madhu Tata**
(678) 755-6227; treasurer@tana.org

*Joint Secretary*
**Subbarao Kolla**
(703)728-1573

*Joint Treasurer*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709

*Chairperson, Board of Directors*
**Dr. Naren Kodali**
(703) 371-5029

*Chairperson, Foundation*
**Jay Talluri**
(631) 523-1999

*Immediate Past President*
**Prasad Thotakura**
(817) 300-4747

*Regional Representatives*
**Anil Lingamaneni** - Canada
(647) 709-9999

**Vijay Gudiseva** - Capital
(703) 400-5047

**Prasad Kolli** - Great Plains
402-201-2276

**Ravi Potluri** - Mid-Atlantic
(267) 252-2496

**Rajani Akurati** - Midwest
(630) 674-4633

**Rao Yalamanchili** - New England
(203) 815-7627

**Jogeswararao Peddiboyina** - North
(248) 946-1520

**Mahidhar Reddy** - Northwest
(425) 802-0219

**Sekhar Kolla** - Rocky Mountains
(480) 252-0210

**Goutham Kumar Gurram** - Southeast
(404) 916-9899

**Dr. Rajesh Adusumilli** - Southwest
(732) 406-6980

**Bhakta Balla** - West
(408) 431-7849


## కార్యనిర్వాహక ఉపాధ్యక్షుని లేఖ

తానా కుటుంబసభ్యులకు నమస్కారం,

ఉన్న ప్రదేశాన్ని విడచి వేరే ప్రాంతానికి వలస వెళ్ళటం తేలికైన విషయం కాదు. అలవాటైన మనుషుల్నీ, పరిసరాల్నీ వదలి కొత్తచోట నివాసం ఏర్పరచుకోవటానికీ, అక్కడ పరిస్థితులతో సర్దుబాటు అవడానికీ పడాల్సిన అవస్థ సామాన్యమైనదేమీ కాదు. దేశంలో ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి పోవడమే కష్టం అనుకొంటే, మన భాష, పద్ధతి ఏమాత్రమూ పరిచయంలేని పరాయి దేశంలో జీవితం కొత్తగా ప్రారంభించడమంటే మాటలా? మొదటితరంలో (1980కి ముందు, కొంతవరకూ 80లలో కూడా) అమెరికా వలస వచ్చిన భారతీయులకి చాలా ఇబ్బందులుండేవి. ఆ ఇబ్బందుల్ని మగవాళ్ళకన్నా ఎక్కువగా భరించింది ఆడవాళ్ళు.

ఆ తరంలో అమెరికా వచ్చిన భారత స్త్రీలలో ఎక్కువమంది (అందరూ కాదు) పెద్దగా చదువుకొన్నవారు కాదు. డాక్టరో, ఇంజనీరో, సైంటిస్టో అయిన భర్త వెనుక ఈ దేశానికి వచ్చినవారు. ఇంగ్లీషు పెద్దగా రాదు. అప్పటి సంఘపు సంప్రదాయాలు, కట్టుబాట్లు మధ్య పెరిగిన ఆడపిల్లలకు బయట సమాజంలో కలివిడిగా తిరగడం అలవాటు లేదు. దుస్తులు, పద్ధతులలో పాశ్చాత్య పోకడలు (గట్టిగా మాట్లాడితే పంజాబీ డ్రస్సులు కూడా) ఆడవారిలో అప్పటికింకా లేవు. అమెరికా వచ్చినా మగవారు ప్రవర్తనలోనూ, ఆలోచనాధోరణిలోనూ– ముఖ్యంగా ఇంటి పనుల, పిల్లల పెంపకం విషయాల్లో– ఇంకా ఇండియాలో ఉన్నట్లే ఉండేవారు. వీటన్నిటికీ తోడు ఆర్థిక అభద్రత.

అప్పుడు అమెరికా ఇండియాకి ఇప్పటికన్నా చాలా దూరంగా ఉండేది. ఉత్తరాలు తప్పించి విడిగా కబుర్లు తెలిసేవి కావు. ఫోను చేయాలన్నా (అదీ అవతలవారికి ఫోను సౌకర్యం ఉంటే), కాల్ బుక్ చేసి గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి. అలవాటైన కూరగాయలూ, తిండి దినుసులూ సులువుగా దొరికేవి కావు. దగ్గర్లో తెలుగు మాట్లాడే కుటుంబాలు చాలా తక్కువగా ఉండేవి. ఇంటర్నెట్ సంగతి సరే, వీడియోలు కూడా అప్పటికి ఇంకా రాలేదు. ఎప్పుడో ఒకసారి స్థానిక తెలుగుసంఘం వారు 16 మి.మీ. ప్రొజెక్టరుతో ఏదో స్కూల్లో ఒక తెలుగు సినిమా వేస్తే పండగ్గా ఉండేది. ఇండియా ప్రయాణాలు తరచుగా చేయడానికి వీలుపడేది కాదు.

అయినా, ఆ తరం స్త్రీలు అమెరికాలో చాలా చొరవ చూపించారు. ఇంటిపనీ, బయటపనీ చేసుకోవటం ఎలాగో నేర్చుకొన్నారు. ఇంగ్లీషు నేర్చుకొని, ఏదైనా ట్రైనింగ్ తీసుకొని, చిన్నవో పెద్దవో ఉద్యోగాలు సంపాదించుకొని భర్తలకు అన్ని రకాలుగా చేదోడువాదోడుగా నిలిచారు. అప్పటి సగటు భారత స్త్రీలలాగే ఇంటిపనీ, వంటపనీ, పిల్లలపనీ వారే చూసుకొనేవారు. అయినా తమదైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొని నిలబెట్టుకొన్నారు ఆ తరం తెలుగు స్త్రీలు.

రోజులు మారాయి. వాటితోపాటు కుటుంబ జీవనంలోనూ, సామాజిక జీవనంలోనూ ఆడవారి పరిస్థితులూ మారాయి. అమెరికా తెలుగు మహిళలు అన్నిరంగాల్లోనూ శరవేగంగా ముందుకు దూసుకుపోతున్నారు. అనేక రంగాల్లో విజయపతాకలను ఎగురవేస్తున్న తెలుగు మహిళలను గుర్తించటానికి, మన తానా సంస్థ చరిత్రలోనే మొదటిసారిగా, అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా, మార్చ్ 8న ఎడిసన్ (న్యూజెర్సీ)లో *'Reaching for the Stars'* మకుటంతో మహిళల కోసం ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహిస్తోంది. మేరీలాండ్ శాసన సభ్యురాలు అరుణా మిల్లర్, మిస్ అమెరికా నీనా దావులూరిలతో పాటు, పలు రంగాలో ప్రముఖ స్థానాలలో ఉన్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. వివరాలు లోపలి పేజీలలో చూడవచ్చు. ఈ సమావేశంతో పాటు వినోద కార్యక్రమాలు కూడా ఉంటాయి. మీరందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరుతున్నాము.

ధన్యవాదాలతో...

**జంపాల చౌదరి**


TANA
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
Celebrates
Reaching for the Stars
INTERNATIONAL WOMEN'S DAY
అంతర్జాతీయ మహిళా దినోత్సవము
Please join with Family & friends
Aruna Miller
Maryland State Delegate
Subha Vedula
2012 American idol Samifinalist
Sunitha
Jhansi
Geetha Madhuri
Pranavi
TICKETS :
$25.00
Children under 10 free
Rama Devi, President ALEAP
MEDIA PARTNER & LIVE COVERAGE
TV5 NEWS
Nina Davuluri
SATURDAY MARCH 8TH 2014
3.00 p.m. (registration starts at 2.00)
Youth Meet & Greet with Nina Davuluri
For Ages between 16-24
ROYAL ALBERTS PALACE
1050, King Georges Post Road, Edison, New Jersey
Ramachary
Saketh
Nandu Hero
Venky Comedian
GRAND SPONSOR:
Kalamandir
Symbol Of South
DETAILS CONTACT :
Laxmi Devineni : 732-822-2493
Dollz Reddy : 732-319-1111
Kavitha Totakura : 908-821-6014
Vasantha Gadamsetty : 732-882-0170
Bindu Madiraju : 732-609-1836
Durga Balusu : 732-429-3342
(Sponsorship & VIP Tickets)
Kalpana Suvarna : 732-470-3376
Bhanu Maganti : 732-407-1433
Sangeeta Dannapuneni : 732-549-1271
Shivani Thana : 201-208-8605
Deepthi Reddy : 732-579-2649
Srinivas Oruganti : 302-562-1810
Vidya Garapati : 732-997-9193
Nagaraju : 973-610-4385
Sudha Reddy : 732-877-7707
NRC Naidu : 732-306-6684
Bobby Yerra : 804-564-4560
Damu Gedala : 856-495-3949
FOR TICKETS CONTACT :
Sudheer Narepalepu: 804-564-4560
Balaji Adapala : 856-495-3949
Balakrishna Sara : 551-208-2846
Nagaraju Vejendla: 214-906-3593
Sirisha Thunuguntla : 904-294-5655
ONLINE TICKETS : www.coralandbeadsgallery.com & www.vedikacreations.com
Mohan Nannapaneni - President, Satish Vemana - Secretary, Ravi Potluri - Regional Representative,
Jay Talluri - Foundation Chair, Vasu Chinna - Foundation Trustee, Bramhaji Valiveti - Director, Rajani Akurati - RR Midwest,
Manju Bhargava - President TFAS, Uma Yalamanchi - Chair, Cultural Programs Committee, Chandini Duvvuri - Chair, Women's Forum
CO-SPONSORS :
OBILI
building the future
KAVI'S SCHOOL OF DANCE
Vedika
PHOTRIYA Photography
Balaji Flowers, Edison,NJ
Deccan Spice
Movers.Com
MEDIA PARTNERS :
TV9
TC TELUGU CINEMA
TeluguPeople

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organisation, Tax ID 36-3060732*

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address: ______________________________ Phone: ______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($300 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Telugu On-line Projects: US$__________
- Other (Specify) ______________________: US$__________

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail it to:*


**TANA Foundation**
**Manjulatha Kanneganti**
TANA Foundation Treasurer
513 Boulder Dr
Southlake, TX 76092


***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***



# అక్కినేని వెళ్లిపోయారు!
# ఒక శకం ముగిసింది...

ఎవరెస్ట్ అలాగే ఉంది.
ఏఎన్నార్ కూడా అంతేననుకున్నాం!
నయాగరా అలాగే ఉంది.
ఆ నటనాధురీ అంతేననుకున్నాం!
చుక్కలన్నీ అలాగే ఉన్నాయి.
చక్కనయ్యా... అంతేననుకున్నాం!
వటవృక్షాలు అలాగే ఉన్నాయి.
నటసామ్రాట్ కూడా అంతేననుకున్నాం!
అనుకున్నాం.
ఇప్పటికీ అలాగే అనుకుంటున్నాం.
ఎప్పటికీ అనుకుంటూనే ఉంటాం!
తెలుగుతెరపై చెరగని సంతకం చేసి,
'ఇక లేరు' అనే మాటను చెరిపేసి
జనవరి 22 తెల్లవారుఝామున
2 గంటలకు నిశ్శబ్దంగా నిష్క్రమించారు అక్కినేని.
ఆయనకిదే తానాపత్రిక అక్షర నివాళి...



# అక్కినేనితో తానా జ్ఞాపకాలు



**అక్కినేని దివంగతులైనారన్న వార్త విని సంస్థ మొత్తంగా తానా సంతాపభరితమైనదంటే అతిశయోక్తి కాదు. తానా తొలిరోజుల నుండీ ఈ సంస్థకి నాగేశ్వరరావుగారితో అనుబంధం ఉన్నది. తానా సభలకి ఆహ్వానించినప్పడల్లా అక్కినేని కాదనకుండా, స్వంత ఖర్చుల మీదనే హాజరవుతూ వచ్చారు. తొలితరం తానా నాయకులు పలువురు ఆయనకి ఆప్తమిత్రులైనారు. అలా పెనవేసుకున్న అనుబంధం ఈ తరంలో కూడా కొనసాగింది. 2012 లో జీవన సాఫల్య పురస్కారం ఇచ్చి తానా ఆయన్ని సత్కరించుకుంది. నాగేశ్వర్రావుగారితో తమ అనుబంధాన్ని పలువురు తానా ప్రముఖులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.**

భారత ప్రభుత్వ సాంస్కృతిక రాయబారిగా 1964లో ఆయన అమెరికా పర్యటించినప్పుడు, మొదటిసారిగా ఏఎన్నార్‌ని కలిశానని తానా తొలి అధ్యక్షులలో ఒకరైన తుమ్మల మాధవరావు గారు గుర్తు చేసుకున్నారు. అలా మొదలైన పరిచయం స్నేహంగా పరిణమించింది.

1974లో నాగేశ్వర్రావుకి గుండె ఆపరేషను అవసరమైనప్పుడు, ఒహాయోలోని క్లీవ్‌లాండ్ క్లినిక్‌లో అది ఏర్పాటయింది. తదుపరి తానా అధ్యక్షులుగా చేసిన కాకరాల చంద్రశేఖర్‌గారు క్లీవ్‌లాండ్ నగరంలో ఒక అపార్టుమెంటు అద్దెకి సమకూర్చి స్థానికంగా అవసరమైన సహాయాలెన్నో చేశారు. ఆపరేషన్నించి కొంత కోలుకున్న తరవాత మిషిగన్ వచ్చి, మాధవరావుగారింట్లో కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకున్నారు అక్కినేని.

1975లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించిన సందర్భంగా పలువురు ప్రవాసాంధ్రులను సన్మానించారు. ఆ సందర్భంలో కెనడా దేశాన్నించి వెలివోలు బసవయ్యగారు సభలకి హాజరై నాగేశ్వర్రావు చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. అటుపైన, ఏఎన్నార్ అమెరికా పర్యటన సందర్భాల్లో కెనడాలో టొరాంటో నగరానికి వెళ్ళినప్పుడల్లా బసవయ్యగారింట్లోనే మకాం వేస్తూండేవారు. ఆ విధంగా వారి మైత్రి కూడా వృద్ధి చెందింది.

1977లో తానా సంస్థగా ఏర్పడ్డంలో మాధవరావుగారూ, బసవయ్యగారూ ముఖ్య భూమికలు పోషించారు. వారి స్నేహాన్ని పురస్కరించుకుని అక్కినేని 1979లో డెట్రాయిట్లో జరిగిన తానా మహాసభలకి అతిథిగా హాజరయ్యారు. అప్పటినించీ ఆయన కనీసం రెండేళ్ళకోసారైనా అమెరికా వస్తూనే ఉన్నారు, తానా సభలలో అడపాదడపా పాల్గొంటూనే వచ్చారు. నాగేశ్వర్రావుగారికి అమెరికా పర్యటనకి రావడం హాయిగా ఉండేదని మాధవరావుగారు అన్నారు. ఇంట్లో ఉన్నంతసేపూ ఏవో పనులు, ఫోన్‌కాల్స్. సినిమాలలో బిజీగా ఉన్నన్నాళ్ళూ ఆ సంబంధమైన పనులు. ఆ ఉధృతం తగ్గినా కూడా ఎవరో ఒకరు వచ్చి కలవడం, సభలకి పిలవడం. అంచేత, అమెరికా వచ్చినప్పుడు అటువంటి అలజడి ఏమీలేక ప్రశాంతంగా










ఉంటుందనీ, తనకి ఇష్టమైన పుస్తకాలు చదువుకోవచ్చనీ, ఆత్మీయులైన మిత్రులతో మనసారా మాట్లాడుకోవచ్చనీ ఆయన భావించేవారు. ఆయన ఎంత పెద్ద స్టారయినా, పరస్పర సంభాషణలో చాలా హాయిగా మనసిచ్చి మాట్లాడేవారని బసవయ్యగారు చెప్పారు. సభల్లో ఉపన్యాసా లివ్వడం ఆయనకి అలవాటైనదే అయినా, ఇద్దరు ముగ్గురు దగ్గరి మిత్రులతో వ్యక్తిగతంగా సంభాషించడమే ఆయనకు ప్రియమైన కాలక్షేపం. అలాగని ఎవరితోనూ వాదనకి దిగేవారు కాదెప్పుడూ. తన అభిప్రాయాలు సూటిగా చెబుతూనే, తనతో విభేదించినా, పరుల అభిప్రాయాల్ని గౌరవించేవారని బసవయ్యగారు గుర్తు చేసుకున్నారు.

1997లో లాస్ ఏంజిల్స్ సభలలో ముఖ్యఅతిథిగా అక్కినేని పాల్గొన్న సమయంలో తోటకూర ప్రసాద్‌గారు ఆయన్ని ముఖాముఖి తొలిసారి కలిశారు. డాలస్ నగరంలో TANTEX వారి ఉత్సవాలకి రమ్మని ఆహ్వానించగా అక్కినేని అంగీకరించి డాలస్ వెళ్ళారు. అప్పటినించీ తాను భారత్ వెళ్ళినప్పుడల్లా నాగేశ్వరరావుగారిని తప్పకుండా కలుస్తూ వచ్చానని చెప్పారు. 2011లో ప్రసాద్‌గారు తానా అధ్యక్షునిగా పదవి చేపట్టిన తరువాత, తానా సంస్థకి నాగేశ్వరరావుగారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని పురస్కరించుకుని, ఆయనకి ఘనసన్మానం చెయ్యాలని సంకల్పించారు. ఆ ప్రణాళిక 2012 సంవత్సరానికి రూపుదిద్దుకున్నది. అక్కినేని 89వ పుట్టినరోజు సందర్భంగా, అమెరికాలో ఆరు నగరాలలో సభలు జరిపి మొత్తం 89 మంది తెలుగు మహామహులను అక్కినేని చేతి మీదుగా సత్కరించారు. చివరిగా డాలస్ నగరంలో మేరియాట్ హోటల్లో అక్కినేని పుట్టినరోజు వేడుక జరిపి ఆ వేదికపై ఆయనకి జీవనసాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఆ సందర్భంగానే అక్కినేని ముఖంతో ముద్రాంకితమైన 89 నాణేలను విడుదల చేశారు. దేశ విదేశాల్లో ఎన్నో రకాల అవార్డులూ, సత్కారాలూ అందుకున్నా, డాలస్‌లో తానావారు జరిపిన సత్కారం వినూత్నంగానూ, విలక్షణంగానూ ఉన్నదని నాగేశ్వరరావుగారు ప్రశంసించినట్టు ప్రసాద్‌గారు గుర్తు చేసుకున్నారు.

ఏఎన్నార్ మరణవార్త తెలిసిన వెంటనే, ప్రస్తుత తానా అధ్యక్షులు మోహన్ నన్నపనేని అక్కినేని కుటుంబానికీ, అభిమానుల బృందానికీ తానా సంస్థ తరపున సంతాప సందేశం పంపించారు. నాగేశ్వరరావుగారు ఒక సినీ తార మాత్రమే కాదు, మంచి మనిషి, మంచి స్నేహితుడు, మంచి కుటుంబీకుడు అని మిత్రులు గుర్తు చేసుకున్నారు.



# ఓ బాటసారీ...
# నిను మరువమోయీ...

శ్యామసుందర్ కొట్లపాటి, *Sylvania, Ohio, USA*



ఆరడుగుల అందగాడు కాదు, అమెరికా చదువులు లేవు
చెప్పులు లేని కాళ్ళు తిరిగాయీ గుడివాడ వీధుల లోగిళ్ళు
రామపురం నుంచి సాగిన ప్రయాణం – చేరింది హస్తినాపురం
'పద్మా 'లన్ని కోరి వచ్చి, చేసాయి నిన్ను నటనకు కలికితురాయి
ముక్కు సూటిగా మాటలాడే తత్వం,
నిండిన మానవీయతే నీ సొంతం
నిష్కర్షగా, నిక్కచ్చిగ మాట్లాడటమే నీకు తెలిసిన నిజం
అందుకే నీది మడతలు లేని మనసు, ముడతలు లేని సొగసు
నీ నటనా విశ్వరూపం, తెలుగు కళామతల్లి నుదుటి తిలకం
తెలుగుతెరకు నీవు అందించిన చిత్ర కళాఖండాలు
ఆంధ్ర ప్రేక్షకులు కలకాలం దాచుకునే తీపిగుర్తులు
నీవు లేక అయ్యింది, తెలుగు చిత్రసీమ, కళ్ళు లేని కబోది
ప్రేమలోని మాధుర్యం చూపిన రాజు, తెలుస్తుంది చూస్తే బాలరాజు
'కలిమిలేమికి, కావడి కుండలకు' ధైర్యం నేర్పిన బాసు,
ఆంధ్రుల కిచ్చిన మందే 'దేవదాసు'
'చేతిలో చెయ్యేసి చెప్పిన పిల్లడు'
మన తెలుగువాళ్ళ 'దసరాబుల్లోడు'
'టాటా వీడుకోలు గుడ్ బై ఇంక సెలవు' అంటూ వెళ్ళాడు
మన 'బుద్ధిమంతుడు'
ప్రపంచానికి నాస్తికుడు, కాని వేదాంత సారంలో అగస్త్యుడు
మనోనిబ్బరం, క్రమశిక్షణలలో, మేరు నగధీరుడు
చలనచిత్ర వినీలాకశములో, ధ్రువతారవయ్యావు అక్కినేని!!!
ఓ!!!!! బహుదూరపు బాటసారి!!!
రోదిస్తున్నాయి తెలుగు 'మూగ మనసులు'
మరవదొయి నిన్ను, ఎన్నటికి మా వెన్నెల గోదారి!!!



# పెద్దకొడుకు వెళ్లిపోయాడు!



నువ్వు వెళ్లావు... ఈలోకం ఏడ్చింది!
మర్చిపోవడానికి నువ్వు నిన్నొచ్చిన సినిమా కాదు..
మొన్న చూసిన సంగతి కాదు..!
చిన్న జ్ఞాపకం అసలే కాదు- తెలుగోడి జీవితం.
ఈ నిజం కంటికి తెలీడం లేదు..
కన్నీటి కెరటాలన్నీ నీ అన్వేషణకు బయల్దేరాయి
గుండెలకు అర్థం కావడం లేదు..
లయతప్పి నీ పేరే స్మరిస్తున్నాయి.
అప్పుడు దేవదాస్ ఏడిపించింది కాసేపే
ఈ విషాదం మాత్రం మాకు జీవితాంతం!
నీ కోసం ఏడ్చీ ఏడ్చీ ఎన్ని గుండెలు అలసిపోతున్నాయో
నీ కోసం ఇన్ని హృదయాలు తపిస్తుంటే
నీ పేరే మంత్రంలా జపిస్తుంటే
మాటైనా చెప్పకుండా మాయమైపోయావా!
అయినా...
చితిమంటల చీకటిలోనూ
నీ వెలుగుని చూస్తున్నాం!
ఇంతటి విషాదంలోనూ
నీ విజయాన్ని కీర్తిస్తున్నాం!
ఎందుకంటే నువ్వంటే ఎవరో కాదు... మేమే!!

నా గుండె కొట్టుకొంటుందో, ఆగిపోయిందో తెలియడంలేదు నాకు.

అయినా ఇంకా నీ గురించి ఆలోచిస్తున్నానేంటి? నీ పేరే తలచుకొంటున్నానేంటి?

నీ తల్లిని కదా, ఆ శక్తి నాకుందిలే.

'అక్కినేని అమర్ రహే... అక్కినేని అమర్ రహే...'

బాధతో వణుకుతున్న గళాలు వినిపిస్తున్నాయ్. ఆ మాట చెవిన పడినప్పుడల్లా ఉలిక్కిపడుతున్నా. 'నా బిడ్డడేడీ...' అంటూ నిన్ను గుండెల్లో దాచుకోవాలనుకొంటున్నా. కానీ ఏమీ చేయలేకపోతున్నా.

నీ గురించి ఎవరెవరో మాట్లాడుతున్నారు. నీ గొప్పదనం దేశమంతా కీర్తిస్తోంది. నాకూ పెదవి విప్పాలని ఉంది కన్నా...! కానీ కంటి ముందు మునుపెన్నడూ లేనంత చీకటేంటి? గుండెల్లో ఇంత బరువేంటి? నా ముందు ఈ కన్నీటి సంద్రమేంటి?










కడుపు కోతంటే ఇంత కటువుగా ఉంటుందా?

'ఎన్టీఆర్ ఏఎన్నార్ చిత్రసీమకు రెండు కళ్లు' అని అందరూ చెప్తుంటే ఎంత పొంగిపోయేదాన్నో.

ఒకడు నా మనసైతే.. రెండోవాడు నా ఆత్మ అని గర్వంగా చెప్పుకొనేదాన్ని. ఇప్పుడు ఆ గర్వమేది? నా ఆత్మ ఎక్కడికి వెళ్లిపోయింది?

అప్పుడు చిన్నోడు ఇద్దరినీ వదిలేసి అర్థాంతరంగా వెళ్లిపోయాడు. సగం చీకటిలో నువ్వున్నావన్న ధైర్యంతో బతుకుతుంటే ఇప్పుడు నువ్వు... ఇలా!

పెద్దకొడుకన్నమాటేగానీ మనం అలా ఏనాడైనా ఉన్నామా? నా వయసు 84... అందులో నీవే 74... అయినా సరే, నిన్ను పొగిడితే నా దిష్టే తగులుతుందని ఎన్ని మెచ్చుకోళ్లు మనస్సులో దాచుకొన్నానో.

నీ నటన... నీ నాట్యం...

నీ పలుకు... నీ గెలుపు...

కళ్ల నిండా చూసుకొని పొంగిపోవడం... మనసు నిండా నింపుకొని మురిసిపోవడం తప్ప. ఏనాడైనా నీ ముందు బయటపడ్డానా? ఇప్పుడైనా చెప్పుకోకపోతే ఏనాటికీ చెప్పలేనేమో...?

'ధర్మపత్ని'లో నిన్ను తొలిసారి చూసినప్పుడు కంటికి ఏమాత్రం ఆనలేదు. 'ఇందుగలడందులేడన్న సందేహంబు వలదు...' అని పద్యం పాడావంతే. తరవాత నువ్వెక్కడా అంటూ నీ జాడ వెదికా. కొన్నాళ్లు కనిపించలేదు. మళ్లీ ఓ మెరుపు... 'సీతారామ జననం'లో రాముడిలా. అప్పుడు మాత్రం గుండెల్లో నీ రూపం ముద్రించేసుకొన్నా. నువ్వొచ్చి పోయే మేఘం కాదని, నిశ్చలంగా నిర్మలంగా ఉండే ఆకాశమని ఆరోజే అర్థమైపోయింది. నిజం చెబుదునూ... నా కంటి దీపంలా కనిపించావ్. 'బాలరాజు'గా ముస్తాబై 'చాలురా వగలు' అంటూ యుగళ గీతాలు ఆలపిస్తున్నప్పుడు నా మనసుకి ఇంకాస్త దగ్గరయ్యావు. మళ్లీ 'కీలుగుర్రం' ఎక్కి 'ఎంత దయామయివే...' అంటూ పాడుకొంటున్నప్పుడు నీ వేషం, నీ నడక చూసి భలే ముచ్చటేసింది. జానపదం నీ పాదాక్రాంతమవుతుంది అని అప్పుడే అనుకొన్నా.

'దేవదాస్' పాత్ర కోసం నీ పేరు వినిపించినప్పుడు, 'విప్రనారాయణ'గా నీ రూపం కనిపించినప్పుడూ ఎన్ని సందేహాలో తెలుసా...?

అంత క్లిష్టమైన పాత్రల్లో చిట్టికన్న నెగ్గుకొస్తాడో లేడో అని ఎంత కంగారుపడిపోయేదాన్నో. కానీ నా భయాలన్నీ పటాపంచలు చేసేవాడివి.

పీక్కుపోయిన మోహం - లోతైన కళ్లు - చేతిలో మద్యం సీసా...

నమ్మవుగానీ... నిజంగా తాగావేమో అని ఎంత కంగారుపడిపోయేదాన్నో.

'ఖళ్ ఖళ్' అని దగ్గుతుంటే నా గుండెలు అదిరిపోయేవి. నీకేమైపో










యిందో అని హైరానా!

అదంతా ఒట్టి నటనే అని నాకే తెలియకుండా చేశావ్. నీ నటన లోతు, ఎత్తు, బరువు కొలవడానికి వీటికంటే పెద్ద సాధనాలున్నాయా.? 'ఇద్దరు మిత్రులు'లో ఇద్దరిలా ఒక్కడివే ఎలా మాయ చేశావ్. అంతా ఓ కలలా అనిపిస్తోంది. ఆనాటి నటన... ఈతరానికీ పాఠమే కదా...? 'నవరాత్రి'లో తొమ్మిది రూపాల్లో కనిపించినప్పుడు ఏ పాత్రలో నీ విజృంభణ బాగుందో తేల్చుకోవడానికి నేనే తిప్పలు పడ్డాను.

చిన్నోడు పౌరాణికం, నువ్వు సాంఘికం...

చెరో రాజ్యం పంచుకొని ఏలుతున్న చక్రవర్తుల్లా అనిపించారు. అందరి కళ్లూ మీమీదే. ఏనోట విన్నా మీ పేర్లే. సావిత్రి, జమున, వాణిశ్రీ, మంజుల... ఎవరి పక్కనైనా భలే బాగుండేవాడివి. ప్రేమకథలూ, నవలా చిత్రాలు, చారిత్రక గాథలూ ఎన్ని రూపాల్లో నిన్ను చూసుకొనే భాగ్యం దక్కిందో. నీకు సూటు భలే సూటైపోయేది. పంచె కడితే ఇంకెన్ని వన్నెలో. దసరాబుల్లోడు, ప్రేమనగర్ ఇదంతా ఓ స్టైల్. కాలేజీ కుర్రాళ్లంతా నిన్ను అనుకరిస్తుంటే ఎన్నిసార్లు మనసులోనే మెటికలు విరుచుకొన్నానో...? డాన్సులంటే ఇలా ఉంటాయి, ఇలా ఉండాలీ అని నాకే నేర్పావ్ చూడూ. అప్పుడు నాకంటికి హిమాలయంలా కనిపించావు.

అవార్డులన్నీ నీ పాదాక్రాంతమవుతున్నప్పుడు, బిరుదులు నీ పేరు ముందు చేరి పులకించిపోతున్నప్పుడు 'ఇవన్నీ ప్రేక్షకుల చప్పట్ల కన్నా గొప్పవి కావు..' అని నువ్వు అనగలిగావుగానీ- నేను మాత్రం కన్నతల్లిగా ఎంత సంబరపడిపోయానో నీకేం తెలుసు. కొడుకు, ప్రియుడు, భర్త, తాతయ్య, భక్తుడు, వేదాంతి... నేను వూహించుకోవాలంతే. ఇట్టే ఆ రూపంలోకి వెళ్లిపోయేవాడివి. ఇంత శక్తి నీకెలా వచ్చిందో నాకిప్పటికీ అర్థంకాదు.

నా గుండె నువ్వైపోయినప్పుడు... నీ గుండె నీ మాట వినలేదు.

ఆ క్షణం నాకేం తోచలేదు కన్నా.. అమెరికా వెళ్లావన్నమాటేగానీ మనసంతా కంగారే. ఆఖరికి దాన్నీ జయించావ్.

మొన్న క్యాన్సర్ అన్నప్పుడు నా వూపిరి ఆగినంత పనైంది. 'నాకేం కాదు.. అభిమానుల ఆశీస్సులే ఆయుష్షు పోస్తుంద'న్నావ్. వందేళ్ల పండుగ చేసుకొంటానని మాటిచ్చావ్.

ఆ మాటలు విని, నీ తెగింపు చూసి నాక్కూడా ధైర్యం వచ్చింది. నాకిప్పుడు తెలిసింది. నాకు ధైర్యం ఇవ్వడానికే నువ్వలా మాట్లాడావేమో అని. నిజంగా ఆశీస్సులకు అంత బలముంటే... నిన్ను తీసుకెళ్లే ధైర్యం ఆ భగవంతుడికైనా ఉండేదా? ఈ వయసులో ఈ కడుపుకోత తప్పేది కదరా.

కానీ ఒక్కటి మాత్రం బలంగా అనిపిస్తుంది. ఆగిపోయిన నా గుండెకు లయగా మారడానికి, కాంతిలేని నా చూపుకి జీవం పోయడానికి మళ్లీ ఎక్కడోచోట పుడతావ్. ఎందుకంటే నీ ఆశ.. శ్వాస అచ్చంగా నేనే అని నాకు తెలుసు. నీ ఆత్మ, నీ మనసూ అన్నీ నాకే అనీ తెలుసు. అందుకే నీ రాకకోసం... మరో నీ జన్మకోసం ఇలానే నాలోని కళని బతికించుకొంటూ, కన్నీళ్లను దిగమింగుకొంటూ, రాబోయే తరంలో నిన్ను వెతుక్కొంటూ బతికేస్తుంటా. త్వరగా పుట్టేయరా కన్నా...

- తెలుగు సినిమా తల్లి

## అక్కినేని జీవిత విశేషాలు

- కృష్ణాజిల్లా వెంకటరాఘవాపురంలో 1924 సెప్టెంబర్ 20న జన్మించారు.
- తల్లిదండ్రులు వెంకటరత్నం-పున్నమ్మ.
- భార్య: స్వర్గీయ అన్నపూర్ణ
- సంతానం: సత్యవతి, నాగసుశీల, సరోజ, వెంకట్, నాగార్జున
- నాలుగో తరగతితోనే చదువుకు స్వస్తి.
- రాఘవాపురం పాఠశాల వార్షికోత్సవంలో చంద్రమతిగా ఆడవేషం.
- తొలినాళ్లలో ఎక్సెల్షియర్ నాటక సంస్థలో పని చేశారు.
- ఘంటసాల బలరామయ్య ద్వారా వెండితెరకు పరిచయం.
- 1944 మే 8న సినీనటుడిగా మద్రాసులో అక్కినేని ప్రస్థానం ప్రారంభం
- 'తల్లిప్రేమ' చిత్రంలో కుర్రాడిగా తొలివేషం.
- 17 ఏళ్ల వయస్సులోనే 'ధర్మపత్ని' చిత్రంతో తెరంగేట్రం.
- 'కీలుగుర్రం' బాలరాజు చిత్రాలతో జానపద కథానాయకుడిగా, మాస్ హీరోగా తన ముద్ర.
- సంసారం అక్కినేని నటించిన మొదటి సాంఘిక చిత్రం.
- తొలినాళ్లలో తన చిత్రాలకు తానే పాటలు పాడుకునేవారు.
- అక్కినేని సినీ జీవితాన్ని మలుపు తిప్పిన చిత్రం 'దేవదాసు'
- అక్కినేని, ఎన్టీఆర్ కలిసి నటించిన తొలి చిత్రం 'పల్లెటూరి పిల్ల'.
- సంసారం, మిస్సమ్మ, తెనాలి రామకృష్ణ చిత్రాల్లో కూడా ఎన్టీఆర్‌తో కలిసి నటించారు.
- మిసమ్మ, చక్రపాణి, ప్రేమించిచూడు చిత్రాల్లో హాస్యప్రధాన పాత్రల్లో మెప్పించారు.
- సుడిగుండాలు సినిమాకు మొదటి ఫిల్మ్‌ఫేర్ అవార్డు
- తమిళంలోకి అనువదించిన తొలి తెలుగు చిత్రం అక్కినేని 'కీలుగుర్రం'.
- ఓర్ ఇరువు, అన్బుమగళ్,చ అతిశయపెణ్, దైవమేతునై, ఎంగళ్ సెల్వి, పెణ్‌మనం మొదలైనవి అక్కినేని నటించిన తమిళ చిత్రాలు.
- 1957-నటసామ్రాట్
- 1968- పద్మశ్రీ
- 1977- కళాప్రపూర్ణ
- 1989- రఘుపతి వెంకయ్య అవార్డు
- 1991- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు
- 1993- గౌరవ డాక్టరేట్
- 1995- అన్నా అవార్డు (తమిళనాడు ప్రభుత్వం)
- 1996- ఎన్టీఆర్ జాతీయ ఫిలిం అవార్డు
- 1998- పద్మభూషణ్
- 2011- పద్మవిభూణ్
- 2013లో తానా జీవిత సాఫల్య పురస్కారం (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా)
- నాలుగు సార్లు ఫిలింఫేర్ అవార్డులు: 1968 (సుడిగుండాలు), 1973 (మరపురాని మనిషి), 1991 (సీతారామయ్యగారి మనవరాలు), 1994 (బంగారు కుటుంబం)
- మేఘసందేశం, బంగారు కుటుంబం చిత్రాలకు నంది అవార్డులు.
- మధ్యప్రదేశ్ ప్రభుత్వం నుంచి కాళిదాసు కౌస్తుబా అవార్డు.



## మార్గదర్శికి నివాళి...

"అక్కినేని నాగేశ్వరరావు ఎక్కలేని ఎత్తుల్లేవు, సాగలేని దూరాల్లేవు, మోయలేని భారాల్లేవు," అంటూ దాదాపు అరవయ్యేళ్ల క్రితమే బాపు రమణలు ఆంధ్రపత్రికలో అన్న మాటలు అభిమానంతో చెప్పిన అతిశయోక్తులు అనుకున్నా, చిత్రమైన మలుపులు తిరిగిన ఆయన జీవితపథాన్ని తరచి చూస్తే ఆ మాటలు మరీ సత్యదూరం కావనే అనుకోవాలి.

ఎక్కడో వెంకట్రాఘవపురంలో రైతు కుటుంబంలో పుట్టి, నాలుగోక్లాసుతో చదువాపేసిన పిల్లవాడు రెండు దశాబ్దాలు తిరిగేసరికి భారతదేశంలో అత్యంత ప్రతిభావంతులైన నటుల జాబితాలో చేరిపోయాడు. నాటకాల్లో ఆడపాత్రల్లో అద్భుతంగా రాణిస్తున్న కుర్రవాడు సినిమాల్లోకి వెళ్లగానే మాయలమరాఠీల జానపద సినిమాల్లో కీలుగుర్రమెక్కిన బాలరాజయ్యాడు. కత్తియుద్ధాలూ, కర్రసాములంటే నాగేశ్వర్రావే చేయాలి అనుకొంటుండగానే, మందు ముట్టని ఈ మంచిబాలుడు తాగుడికి బానిసైన దేవదాసు పాత్రలో జీవించి సాంఘిక సినిమాల్లో ప్రేమికుడి వేషాలు వెయ్యాలంటే నాగేశ్వర్రావే అనిపించుకుని కొన్ని తరాల యువతీ యువకులకు ఆరాధ్యనటుడయ్యాడు. తెలుగు సినిమా స్వర్ణయుగంలో పల్నాటి బాలచంద్రుడిగా, ప్రేమా, పిచ్చీ ఒకటే అయిన మజ్నూగా, మహాకవి కాళిదాసుగా, చెలియచూపులో చిక్కిన విప్రనారాయణుడిగా, రాజశేఖరుడు సలీంగా, మరువలేని బాటసారిగా, ఇంకా మరెన్నో మరపురాని పాత్రల్లో హృద్యంగా, మనోజ్ఞంగా జీవించి జయభేరి మోగించాడు. నవరసభరితమైన నవరాత్రితో నటజీవన రజతోత్సవం జరుపుకొన్న ఈ బుద్ధిమంతుడు, మారుతున్న తరాల అభిరుచులకి తగినట్టు గుండెనరాలు మార్పించుకొని మరీ దసరాబుల్లోడై స్టెప్పులెయ్యాలంటే నాగేశ్వర్రావే అనే ప్రేక్షకుల గుండెల్లో ప్రేమాభిషేకం చేయించుకొన్నాడు. ఇంకా ఎన్నాళ్లీ కుర్రవేషాలు అని కోప్పడేలోపే సీతారామయ్యగా వయసుకు తగ్గ పాత్రలో ప్రేక్షకులను మెప్పించి ఎంతైనా నాగేశ్వర్రావు నాగేశ్వర్రావే అనిపించాడు. టెలివిజన్‌లోనూ తనదైన ప్రజ్ఞ ప్రదర్శించిన అక్కినేని తొంభయ్యో ఏట కూడా నమ్ముకున్న నటనని వదలిపెట్టని నిత్య శ్రామికుడు.

తెలుగు సినిమా మద్రాసులో వేళ్లు పాతుకుపోయిన తరుణంలో, వ్యక్తిగత విశ్వాసాల కోసం హైదరాబాదు వచ్చేసిన నాగేశ్వర్రావు సందేశాత్మక సినిమాలు తీద్దామని మొదలుపెట్టిన ప్రయత్నాలు చివరికి సుడిగుండాల్లో ఇరుక్కున్నా, అదే సాహసాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించటంలోనూ చూపించాడు. తన రెండు తరాల వారసులను వెండితెరకు కానుకగా అందించాడు. ఆనాడు 'నూరామడనిపించిన హైదరాబాదు'లో ఈనాడు తెలుగు చిత్రరంగం పూర్తిగా స్థిరపడడానికి మార్గదర్శకుల్లో ఒక్కడయ్యాడు.

- జంపాల చౌదరి

తెలుగునాడి, అక్టోబర్ 2004




# Winter Coats Distribution by TANA to Homeless Kids in Washington, DC

TANA members in DC area partnered with the local help group, Hope for Humanity, to distribute over 100 winter coats to poor children in Prince George County. The country is experiencing one of the severest winters on record, and this help of warmth is very much welcomed by the community. Denise Ross, Supervisor of Prince George's County homeless shelters and Dorothy Clowers, Principal of William Paca Elementary School, expressed their gratitude towards TANA and Hope for Humanity for this humane gesture.

TANA was represented by Satish Vemana (Secretary), Subba Kolla (Jt. Secretary), Vijay Gudiseva (Regional Rep), Trilok Kantheti (former Regional Rep). Hope for Humanity volunteers, Balaji Vanapamula (President), JayapradaValluripalli (Vice President), Nagendra Polu (Director), and other members: Sreya Atluri, Kiranmai Vemula, Jyothi Nallu also attended the event. TANA Life members that attended this event are: Rama Chowdary Upputuri, Sudhakar Chalamalasetty, Radhakrishna Atluri and Venkat Chalamalasetty.



# Meet and Greet with TANA Joint Treasurer in Jacksonville, FL



Jacksonville Telugu community organized a Meet and Greet with Anjaiah Chowdary Lavu, TANA Joint Treasurer, at Flavors Restaurant. Mr. Chowdary spoke about the various service programs being spearheaded by TANA across North America. He stressed the emergency assistance program, TEAM Square, had helped hundreds of Telugu families facing unexpected catastrophic hardship, including domestic violence, homicide and suicide. Through the generosity of over five thousand donors and tireless efforts of over three hundred volunteers, TEAM Square has emerged as a role model, not just among Telugu organizations, but among all Indian American organizations, Mr. Chowdary observed. He also illustrated various charitable programs TANA implements in Andhra Pradesh, with total projects value exceeding 200 crore Rupees. Mr. Chowdary closed his talk by sharing his two mottos- Helping hands are better than praying lips; Service to mankind is service to God. The assembled Telugu people reacted positively and came forward to support TANA service projects.

# TANA leaders at GWTCS Sankranthi Program





Greater Washington Telugu Cultural Sangam (GWTCS) celebrated Sankranthi program at Woodson High school, Fairfax, VA. The program was cosponsored by TANA and many of TANA's present and past leaders graced the occasion. TANA President, Mohan Nannapaneni addressed the gathering and underscored TANA's strong involvement in the Capitol region. On this occasion, GWTCS gave its first social service award to past TANA Regional representative, Jayaprada Valluripalli.





# TANA Gastric Health Camp in Prakasam District

**TANA** conducted the first ever medical camp focused on Gastric Health at Parchoor, Prakasam District in December. A team of thirteen doctors, including four specialists from the Asian Institute of Gastroenterology, Hyderabad conducted the camp. Expensive diagnostic tests such as Ultrasound scans and Endoscopy were offered to patients who seemed to need them. A total of 450 patients were checked from which 80 Ultrasound scans and 43 Endoscopies were performed. In addition, free medicines were distributed.

A medical camp of this magnitude would not have been possible without the support of the Andhra Jyothy MD, Mr. Vemuri Radhakrishna. Mr. Ashok Kolla coordinated the logistics and Subba Kolla, TANA Joint Secretary, inaugurated and observed the camp. Jay Kureti, former TANA EC member, also attended the camp from Hyderabad. Special thanks are due to the Rotary Club of Parchoor.

TV News coverage by ABN - Andhra Jyothy may be viewed at http://www.youtube.com/watch?v=LwjV2eby76A






# విదేశాల్లో తెలుగు కోర్సులకు సహకరిస్తాం -ఎల్లూరి శివారెడ్డి

విదేశాల్లో తెలుగు బోధనకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకరిస్తుందని ఉపాధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి వెల్లడించారు. 'తానా' తెలుగు భాషాభివృద్ధి కమిటీ అధ్యక్షులు యార్లగడ్డ శివరామ్ శుక్రవారం హైదరాబాదులో తెలుగు విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. తానా ఆధ్వర్యంలో అమెరికాలో నాలుగేళ్ళ తెలుగు కోర్సు, ఇతర సాంస్కృతిక అంశాల కోర్సులు ప్రారంభిస్తున్నామని శివరామ్ తెలియజేశారు. కోర్సుల నిర్వహణ, పరీక్షలు, ధ్రువీకరణ పత్రాల ప్రదానం తదితర అంశాలపై అవగాహన ఒప్పందం కుదుర్చుకొనేందుకు సిద్ధంగా ఉన్నామనీ, దీనికి నిర్వహణ మండలి ఇప్పటికే ఆమోదం తెలిపిందని ఎల్లూరి శివారెడ్డి చెప్పారు. అయితే తగిన ప్రమాణాలు పాటించడం తప్పనిసరని స్పష్టం చేశారు. తానా నడపబోయే కోర్సుల పాఠ్యాంశాల రూపకల్పనకు విశ్వవిద్యాలయం సహకారాన్ని అందిస్తుందని ఆయన చెప్పారు. రిజిస్ట్రార్ ఆచార్య కె. ఆశీర్వాదం, మండలి వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం సంచాలకులు ఆచార్య డి. మునిరత్నం నాయుడు సమావేశంలో పాల్గొన్నారు.



# Telugu American Appointed to President Obama's Kitchen Cabinet

Esteemed engineer, Mr. Bhanoji Rao Yedavalli, of Hoffman Estates, IL, has been appointed an honorary member of President Obama's Kitchen Cabinet. This honorary appoint will last till the end of Obama presidency.

The President's Kitchen Cabinet is a group of experts that the President relies on for advice on specific public issues. Mr. Yedavalli has been a long time resident of Chicago area and served the local and state governments as a Professional Engineer (P.E.) at various ranks, most recently as Senior Technical Specialist and Senior Advisor. He re-

tired from active service in 2008. Mr. Yedavalli has also been a member of the Democratic National Committee for a long time.

Mr. Yedavalli holds a B.Sc. (with a University first) from Andhra University, a B.E. in Mechanical Engineering from the Govt. College of Engineering, Kakinada and an M.S. in Mechanical Engineering from Youngstown State University.

Sreedevi Yedavalli, Bhanoji's wife, is a Senior Environmental Specialist with USEPA in Chicago. Their children are both settled as doctors, son Venkataramana being a Radiologist and daughter VenkataPurnahamsi being a Neonatologist.

Commenting on this rare political honor, Mr. BhanojiYedavalli observed that it is a recognition for hard work and commitment to excellence. TANA Patrika congratulates Mr. Yedavalli.




# Sankranthi and Republic Day Celebrations in Detroit




Detroit Telugu Association (DTA) celebrated Sankranthi program at Novi High School Auditorium on a grand scale with a variety of cultural items reflecting Telugu culture and patriotic themes.

The venue was full of energy and spirit of unity with more than 500 Telugu families gracing the occasion even in extreme weather conditions. The guests were warmly welcomed by the executive committee and were served delicious dinner by Aahar Restaurant. Sankranthi special Ariselu provided by Chutneys was a special treat to the guests. To kick off the cultural entertainment, incoming President of DTA, Venugopal Suraparaju introduced the program and DTA Cultural Secretary Leelaprasad Pamidimukkala conducted the programs as MC. More than 120 local talents of all ages participated and performed on the juncture of the colorful evening. Stage setup and decorations were done entirely by youth committee members.Venugopal explained that 2014 plan is to have more community activity programs and youth related activities.



At the intermission, the new Executive Committee for the year 2014 was introduced to the members. The audience also observed a minute of silence in homage to the recently departed Telugu legend, ANR. Srinivas Gogineni (TANA Foundation Secretary) praised Sri ANR's life as a great example for hard work and good message to follow.



# మిన్నెసోటా తెలుగువారి సంక్రాంతి సంబరాలు

మిన్నెసోటా తెలుగు కుటుంబాలు తీవ్రమైన చలి మరియు మంచు తుఫాను నడుమ మిన్నెసోటా తెలుగు సంఘం (టీమ్) వారు మేపల్ గ్రోవ్ హిందూ మందిరంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. హిందూ మందిరం ఆలయ ప్రాంగణం పట్టుపంచలు, పట్టుచీరలు, తెలుగు సాంప్రదాయ వస్త్రాలతో జన్మభూమిని, సంక్రాంతిని తలపింపజేసింది. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆబాలగోపాలాన్ని విశేషంగా ఆకర్షించింది. టీమ్‌వారు ఏర్పాటు చేసిన తెలుగు సంప్రదాయ విందుభోజనం భక్తులందరు ఆస్వాదించారు.

భోజనాంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో తెలుగువారు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు కుటుంబాలవారిని గొబ్బెమ్మల ఆట, పిల్లలు జానపద నృత్యాలు, సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకొన్నవి. నృత్యాలయ డాన్స్ అకాడెమి వారు నిర్వహించిన మోహినీ భస్మాసుర నృత్యనాటిక ప్రేక్షులందిరిని మంత్రముగ్ధుల్ని చేసింది. వైకుంఠం, కైలాసం సెట్టింగులు మరియు నటీనటుల ఆహార్యం అభినందనీయం.

టీమ్ గౌరావాధాక్షులు శ్రీ దుర్గాప్రసాద్ కూనపరెడ్డి ఈ కార్యక్రమం విజయవంతం అవటానికి కృషి చేసిన టీమ్ వారిని మరియు వాలంటియర్లను అభినందించారు.










# కర్మభూమి

ఎర్రాప్రెగడ రామకృష్ణ

కర్మను ఆచరించే భూమి, లేదా కర్మభూమి- అని భారతదేశానికి ప్రతీతి. భారతదేశం కర్మలను ఆచరించడం మూలంగా మొత్తం ప్రపంచానికే మేలు జరుగుతోందన్న భావనతో పూర్వీకులు మన దేశానికి ఆ రకమైన ప్రాశస్త్యం కల్పించారు.

ఇక్కడ మనకో ప్రశ్న ఎదురవుతుంది. కర్మ అనేది భారతీయులు మాత్రమే చేస్తున్నారా, మిగతా దేశాల వాళ్లు చెయ్యడం లేదా? భారతదేశాన్ని మాత్రమే కర్మభూమి అని ఎందుకు అనాలి- అనిపిస్తుంది. ఏ కర్మా చెయ్యకుండా మనిషి క్షణం కూడా ఉండలేడు- 'నహి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్' అని భగవద్గీతే స్పష్టం చేసింది. ఈ భూమిపై జీవించే ప్రతి మనిషీ ప్రతిక్షణం ఏదో కర్మను ఆచరిస్తూనే ఉన్నాడని ఆ మాటకి అర్థం. అలాంటప్పుడు కర్మల విషయమై భారతదేశపు ప్రత్యేకత ఏమిటి?

ఏమిటంటే- "కర్మలు చేస్తూనే ఉండాలి కాని, 'నేను చేస్తున్నాను,' అనే భావన విడనాడి కర్మల్లో నిమగ్నం కావాలి. అంతేకాదు, కర్మఫలం మీద మనిషికి అధికారం లేదని గ్రహించాలి," అని ఋషులు ఎన్నో రకాలుగా మనకు నూరిపోశారు. 'కర్త ఈశ్వరుండనియెడి నిశ్చయంబు దృఢమై మది నిల్చిపోవాలి,' అని భారతం శాంతిపర్వం బోధించింది. 'ఫలముల ఎడ బ్రహ్మార్పణ' భావన కలగాలని నేర్పిపెట్టింది. ఋషుల ఆదేశాలను మన పూర్వీకులు శిరసావహించారు. యజ్ఞాల్లో అగ్నికి హోమద్రవ్యాలను ఆహుతినిచ్చే సమయంలో 'నమమ' (నాది కాదు) అనుకుంటూ వచ్చారు. ఫలితాలను ఈశ్వరుడికి అంకితం చేస్తూ వచ్చారు.

ప్రపంచం అంతటినీ దృష్టిలో పెట్టుకున్నారు. కనుకనే లోకాలన్నీ సుఖంగా ఉండాలి (లోకాస్సమస్తాః సుఖినోభవంతు) అనేంత విశాలమైన భావాలను మన పెద్దలు విశ్వానికి అందించగలిగారు. సర్వేజనాస్సుఖినోభవంతు- అని చేసే ప్రార్థన సర్వే డిపార్టుమెంటులో పనిచేసేవారి కోసం కాదు- ఈ భూమండలం మీద ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్న మన పెద్దల ఆకాంక్షకు చిహ్నం- ఆ అద్భుతభావన! ఆధ్యాత్మికత విషయమై ప్రపంచదేశాలన్నీ భారతదేశం వైపు చూపు సారించడంలోని రహస్యం ఏమంటే- భారతీయుల కర్మఫలం మానవజాతి అంతటికీ మేలు చేకూరుస్తున్నది.

ఈ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో చెప్తూ మన పెద్దలు ఒక ఉదాహరణ చూపించారు. మనిషి ఆహారాన్ని పొట్టలోకి పంపిస్తాడు. అక్కడ ఆహారం జీర్ణమై అన్నసారం తక్కిన అవయవాలన్నింటికీ సరఫరా అవుతుంది. అంటే శరీరభాగాలన్నింటికీ మనిషి ఉదరమే శక్తిని, చైతన్యాన్ని సరఫరా చేస్తోంది. అంతే తప్ప, చేతికో కాలికో సేవ చెయ్యడం వల్లగాని, మసాజ్ వంటి ప్రక్రియల ద్వారాగాని శరీరభాగాలకు పోషణ జరగదు. పొట్ట నుంచి సరఫరా అయ్యే అన్నసారం ద్వారానే వాటికి చైతన్యం సమకూరుతోంది. అలాగే విశ్వానికంతటికీ భారతదేశంలో జరిగే కర్మాచరణమే శక్తిని సమకూరుస్తోంది అని వివరించారు. ఆ రకమైన మన పెద్దల విశ్వాసానికి చిహ్నంగా మన దేశానికి కర్మభూమి అని పేరు వచ్చింది.



# తెలుగువారి సీతమ్మ 'అంజలీదేవి'కి నివాళి...

అభినవ సీతమ్మగా ప్రసిద్ధి చెందిన అలనాటి సినీ నటి, నిర్మాత అంజలీదేవి చెన్నైలోని విజయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జనవరి 13న కన్నుమూశారు. తన నటనా జీవితాన్ని 8 సంవత్సరాల వయసులోనే రంగస్థలంపై ప్రారంభించిన అంజలి 1947లో గొల్లభామ సినిమాతో చిత్రపరిశ్రమలోకి ప్రవేశించారు. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో 1927 ఆగస్ట్ 27న జన్మించిన అంజలీదేవి అసలు పేరు అంజనీకుమారి. మంచి నర్తకి కూడా అయిన అంజలీదేవి 28 హిందీ, 11 తమిళ సినిమాల్లో నటించారు.  తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో దాదాపు  500 సినిమాలలో నటించారు. వాటిలో 400 వరకు హీరోయిన్‌గానే నటించారు. ప్రముఖ సంగీత దర్శకుడు పి. ఆదినారాయణరావును వివాహం చేసుకున్నారు. తెలుగు సినిమా ఉచ్ఛదశలో ఉండగా అంజలీదేవి హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగారు. లవకుశ చిత్రంలోని సీత పాత్ర ద్వారా మంచి గుర్తింపు పొందారు. ఈ సినిమాలో సీత పాత్రకు ఉత్తమ నటిగా రాష్ట్రపతి గోల్డ్‌మెడల్ అందుకున్నారు. ఇప్పటికీ శ్రీరాముడి భార్య సీత అంటే తెలుగు, తమిళ ప్రేక్షకులకు అంజలీదేవి గుర్తుకు వస్తారు. పౌరాణిక పాత్రలలో ముఖ్యంగా సీతగా, రుక్మిణిగా ఆమె నటన అద్భుతం.

నాటకం ఆరంభం కాబోతున్నది. హాలు నిండింది. నటులందరూ మేకప్‌లు వేసుకుని సిద్ధమై కూచున్నారు. ఆ నాటకంలో ముఖ్య పాత్రధారిణి పసిపిల్లవాడి గొంతు వినిపించగానే 'వస్తాను' అని పరుగెత్తింది. ఆమె పేరు అంజనీకుమారి. ఆ నాటకం పేరు 'విజయదుందుభి'. యుద్ధనిధి సహాయార్థం వూరూరా ప్రదర్శిస్తున్నారు. సదాశివబ్రహ్మంగారు నాటకం రాశారు. బ్రిటిష్ పాలనలో ఉన్న దేశం గనక, కలెక్టరు క్రాలీ (ఐ.సి.యస్.) దగ్గర్నుంచి అందరూ హడావుడిగా ఉన్నారు.

ఆ అంజనీకుమారే అంజలీదేవిగా గొల్లభామ (1947)లో దేవకన్య వేషం వేసింది. ఆ సినిమాలో ఆమె నాయిక కాదు. అదే తొలిచిత్రం గనక, 'వాంప్' వేషం లాంటిది వేసింది. గొల్లభామకీ, ఆ కొత్తనటి అంజలీదేవికీ పేరు వచ్చింది. కీలుగుర్రం (1949)లో మరీ భయంకరమైన పాత్ర; రాక్షసి. రాజుగారి కోటలో ఉన్న ఏనుగుల్నీ, గుర్రాల్నీ తినే పాత్ర! ఇలాంటి పాత్రలతో సినిమారంగంలో ప్రవేశించిన అంజలీదేవి- నాయికగా, వదినగా, తల్లిగా, అమ్మమ్మగా, బామ్మగా దశలవారిగా పాత్రలు ధరిస్తూ- గొప్ప నటిగానూ, మంచినటిగానూ, మహానటిగానూ ప్రసిద్ధి పొందింది.

శ్రీ లక్ష్మమ్మ కథలో పతివ్రతలాంటి పాత్రని అంజలిదేవికి ఇచ్చినప్పుడు అందరూ ముక్కున వేలు వేసుకున్నారు. ఆమె భయపడలేదు. దర్శక నిర్మాత బలరామయ్యగారూ భయపడలేదు. అంజలీదేవి- ఆ పాత్రధారణని ఒక సవాలుగా తీసుకుని నటించి, ఒప్పించారు. ఆమె కృషి ఫలించి, ఆమె నాయికగానే ముద్ర వేసుకున్నారు. అంతకుముందు వచ్చిన పల్లెటూరి పిల్లలోనూ ఆమె నాయికే. అది బాగా నడిచింది. నాటకరంగం మీద, విభిన్నమైన పాత్రలు ధరించి- పునాది వేసుకున్న ఆ నటి ఏ పాత్ర ధరించినా ఎందుకు రాణించదు?- సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాలెన్నో అంజలీదేవి నటనకు గీటురాళ్లుగా నిలబడ్డాయి.







పొన్నలూరి బ్రదర్స్ వారు శోభ (1958)లో ఆమె నాయిక, ఎన్.టి.ఆర్.- నాయకుడు. ఆ సమయంలో ఆమె క్షణం తీరిక లేని నటి. అటు తమిళం, ఇటు తెలుగూ కాక, చిత్ర నిర్మాణంలో కూడా పాలు పంచుకోడంతో రేయింబవళ్లూ శ్రమించేది. చక్కని కంఠం, చక్కని ఉచ్ఛారణ- ఆమె సొంతం. కష్టపడి తమిళం క్షుణ్ణంగా నేర్చుకోడం వల్ల- తమిళ చిత్రాల్లో పెద్ద పెద్ద గ్రాంథిక సంభాషణలు చెప్పడంలో ఇబ్బంది పడలేదు. శివాజీ గణేశన్, ఎమ్.జి. రామచంద్రన్ మొదలైన హీరోలతో నటించి, 'తెలుగు నటా? తమిళ నటా?' అనిపించింది. హిందీ చిత్రాలూ ఉన్నాయామెకు. దేవత (హిందీ)తో మంచి పేరు. శోకపాత్రలు చెయ్యడం అంటే అంజలీదేవే చెయ్యాలన్నంత పేరు. అందుకే లవకుశ సినిమాలో సీత పాత్రకి ఆమె అంతగా అమిరింది. సీతాదేవి అంటే- అంజలీదేవే- అని అభిమానులు ఆమెను విడిచిపెట్టేవారు కాదు. ఎక్కడికి వెళ్లినా పసుపుకుంకుమలతో, ఫలపుష్పాలతో, అభినందనలు! ఇంటికి చూడ్డానికి వచ్చినా- అదే భక్తి! "కొందరు నన్ను, నా పాదాల్ని పట్టుకుని... ఎన్ని కష్టాలు భరించావు తల్లీ... అని భోరున ఏడిచేవారు. వాళ్ళ శోకానికి నేను పులకరించి, కన్నీటిబొట్లు రాల్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి," అని చెప్పేవారు అంజలీదేవి.

ఆమె హీరోయిన్‌గా నటించిన బాలరాజు, అనార్కలి, కీలుగుర్రం, లక్ష్మమ్మ కథ, స్వర్ణసుందరి, రక్షరేఖ వంటి చిత్రాలు ఘనవిజయం సాధించాయి. సొంత నిర్మాణ సంస్థ 'అంజలీ పిక్చర్స్'ను స్థాపించి తెలుగు, తమిళం, హిందీ భాషలలో దాదాపు 28 సినిమాలను నిర్మించారు. అనార్కలి, చండీప్రియ, సువర్ణసుందరి, స్వర్ణమంజరి, మహాకవి క్షేత్రయ్య, భక్త తుకారాం వంటి చిత్రాలను నిర్మించారు. ఈ సంస్థ సినిమాలంటే సంగీత ప్రధానమైనవిగా గుర్తింపు పొందాయి. అక్కినేని నాగేశ్వరరావు, ఎన్టీ రామారావు, ఎమ్జీఆర్, శివాజీగణేషన్ వంటి అలనాటి మహామహులతో ఆమె నటించారు. మహాకవి క్షేత్రయ్య చిత్రం రాష్ట్ర ప్రభుత్వ బంగారు నంది అవార్డును గెలుచుకుంది. వయసు మీదపడిన తరువాత వదినగా, తల్లిగా అద్భుతంగా నటించి మెప్పించారు. అక్కినేని, ఎన్టీఆర్ సరసన హీరోయిన్‌గా నటించి అంజలీదేవి ఆ తరువాత కొన్ని చిత్రాలలో వారికి తల్లిగా, వదినగా కూడా నటించారు.

2005లో రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి వెంకయ్యనాయుడు అవార్డు, 2006లో రామినేని ఫౌండేషన్ విశిష్ట పురస్కారం, 2008లో ఎన్టీఆర్ జాతీయ అవార్డు అందుకున్నారు. అనార్కలి (1955), సువర్ణసుందరి (1957), చెంచులక్ష్మి (1958), జయభేరి (1959) చిత్రాలకు ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం నటనా శిరోమణి, కలైసెల్వి, అరిగ్నార్ అన్న అవార్డు, లైఫ్ టైమ్ అచ్చీవ్ మెంట్ అవార్డులతో సత్కరించింది. అంజలీదేవికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వారు ఇద్దరూ అమెరికాలో స్థిరపడ్డారు. ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్న అంజలీదేవి చనిపోయిన తరువాత కూడా శ్రీరామచంద్ర వైద్య కళాశాలకు అవయవదానం చేసి పలువురికి కొత్తజీవితాన్ని ప్రసాదించారు. ఆదర్శంగా నిలిచారు.

# Telugu Doc in Hollywood



*Go to any hospital in America and ask for an Indian doctor - sure thing, no problem, you will get one. Go to any Hollywood studio and ask for an actor to play the role of such an Indian Doctor - not so easy! Indian American diaspora has produced many success stories in various walks of life, but Hollywood did not figure very prominently in the Indian American dream. Beautiful and talented actress Sarayu Rao not only aspired to that dream, but made it a reality. Sarayu is the daughter of two prominent scholars of Telugu literature, Velcheru Narayanarao and Nidadavolu Malathi. She has been acting on stage, television and cinema since high school, playing Indian and not-so-Indian characters with élan. Most recently, Sarayu embodied the role of Dr. Sydney Napur on the medical drama series Monday Mornings on TNT cable channel to critical acclaim.*

*In the continuing tradition of celebrating exceptional achievements of young Telugu Americans, TANA Patrika is very happy to present this personal interview with Sarayu Rao.*

*Welcome to TANA Patrika, Sarayu. Very happy to have you as our special guest for this issue.*

Thank you for having me.

*Let's get right down to it. Your most recent project- Monday Mornings- a medical drama series on TNT, and you played Dr. Sydney Nupur. Tell us about Dr. Napur. Is she of Indian heritage? Was it identified in the script?*

Yes, Dr. Napur was written of Indian descent. The show was based on Dr. Sanjay Gupta's book, Monday Mornings. The character of Dr. Sydney Napur (Sydney Saxena in the book) was written as an Indian-American, who was petite and an Olympic multi-tasker, and was basically married to her career.

*She is a ball of frenzied energy. What is your method to bring up that kind of energy?*

(Laughs) Yes, she is a ball of frenzied energy! I think I actually have a similar amount of energy so it wasn't all that hard for me to bring up!

*All the main people associated with this project are veterans of TV and film -David E. Kelley, Sanjay Gupta, Ving Rhames, Fred Molina to name a few. How was it to be part of this team? Was it intimidating? Tell us about the experience.*

I was a little intimidated at first to be working with such heavy-hitters but it turned out to be a truly incredible experience in every way. Everyone we worked with- David E. Kelley, Sanjay Gupta, Alfred Molina and Ving Rhames, were all such experts in their craft and were also so generous and kind and fantastic. They raised the bar for everyone. David E. Kelley's writing is so brilliant, which is always a huge gift for an actor. When the writing is that strong, it makes it so much easier to breathe life into a character. Sanjay Gupta brought such








*Sarayu Rao, a native of Madison, WI began acting in high school, performing in musicals such as Pippin, Bye, Bye, Birdie and Oklahoma. She continued to perform in college, getting her BA in Theater Arts from the University of Iowa, while minoring in Spanish. She went on to earn her MFA from The American Conservatory Theater in San Francisco.*

*Sarayu has performed at regional theaters throughout the country including playing Belle in ACT's A Christmas Carol, Livia in The Tamer Tamed, at Shakespeare Santa Cruz, and Varya in The Cherry Orchard at Yale Repertory Theatre.*

*Since arriving in Los Angeles, she has accumulated many TV credits, including recurring roles on the FOX comedy series Sons of Tucson, NBC's Outsourced, CBS's NCIS:LA and TNT's Monday Mornings.*

*Rao's guest-star credits include Grey's Anatomy, The Bridge, In Plain Sight, Franklin & Bash, Harry's Law, Hawthorne, Life and The Big Bang Theory. Additionally, she was in the feature film Lions for Lambs, directed by Robert Redford.*

truth to our show. With the combination of his medical expertise and the story lines he brought to the scripts, we were able to have a medical show that was actually believable! As for Alfred Molina and Ving Rhames, they were absolutely brilliant and it was a pleasure to watch such masters of their craft at work. Alfred is hilarious and was always making us all laugh, then the minute the cameras were on, he was a true professional, focused and on point every time. And Ving was always keeping us on our toes. Ving is absolutely fearless, which is what every artist needs. You never knew what he'd throw at you, which was truly thrilling. Ving and I had great chemistry on screen so we had a lot of fun when we had scenes together.

*Expanding on the above - what was your experience like from shooting the first pilot episode to say 6th or 7th episode? Was there a major difference in the atmosphere in general? For you personally?*



I think the fun part about shooting a full season vs. just an episode is you start getting into a groove. You really get to know the character and you get to dig deep and explore their relationships with the other characters. It's probably one of the most satisfying parts about doing a series.

*Was there a particular plot point that you felt was difficult to handle? Most challenging?*

No, not really. David's writing is uncannily intuitive so the storylines always felt like very natural paths for the character to take. That being said, Sydney's ability to rattle off medical stats and facts in rather long speeches was at times a challenge!

*Was there romance in the game for Sydney? Isn't she too busy? Does she consider dating a distraction?*

Yes, there was romance. My love interest on the show was Johnny Silverman and I absolutely loved working with him. We had a lot of fun when we'd get to shoot together and we've stayed close friends. It was certainly a challenge for Sydney, though, to be in a relationship. Her

number one priority was her career and it was hard for her to learn how to let her relationship be a priority instead. I think if given the time, though she would have gotten there. Eventually.

*Tell us a little bit more about your experience with Ving Rhames - any specific examples of this chemistry?*

Ving is wonderful. He's engaging and unpredictable and an incredibly generous actor. We had a really fun chemistry and had a great time working together. One of my favorite scenes with him was in an episode where Sydney had dug herself into a hole by meddling in one of her boyfriend's (Dr. Lieberman, played by Jonathan Silverman) cases. There's a scene in Ving's office where his character was trying to help me make up with Lieberman. While we were shooting, Ving would throw something new and hilarious into each take. He had Jonathan and me working overtime to keep straight faces.



*You personally have blazed a very non-traditional career track for a Telugu-American Indian young woman. However, as Sydney, you embody that ideal of every Telugu American parent - a daughter who's a successful doctor! Do you see some sweet irony in this? We now have an Indian American Miss America who plans to go to Med School soon. Anything you want to elaborate on Indian American career choices?*

(Laughs) Oh yes! The irony did not escape me! Yes, I suppose I have gone quite far off the beaten path. When it comes to this topic, I truly have my parents to thank. I think whether you're passionate about medical school, like our bright and well-spoken new Miss America, or a career in acting, it's important you follow your heart, no matter what your heritage is. If you give it your 150%, you will do well.

*What was your experience on Sons of Tucson? Angela was not of Indian heritage was she?*

No, Angela was not written of Indian descent. She was just a no-nonsense, feisty woman and I had so much fun playing her.I had a great time on Sons of Tucson! It was one of my favorite shows to work on.

*Growing up with parents both of whom are stalwarts in Telugu literature - did this inform your acting in any way?*

Absolutely. Everything that surrounds you growing up informs you as a person and therefore as an actor. I can't say that it always directly applies to the characters I play, but certainly all that they are has informed who I am and what I do. I'll always be grateful for that.

*What is happening since Monday Mornings - what are your current projects?*

It's been a busy, busy year! Most recently I finished shooting a guest star spot on Grey's Anatomy and I've shot a couple other projects that I'm not allowed to talk about yet. (Laughs)

*Well, if you're sworn to secrecy, I guess we have to leave it at that. Thank you so much for taking time out from your busy schedule to chat with us. From TANA Patrika, we wish you all the best in your future projects. We hope to see you in ever more challenging and engaging roles.*

Thank you. I appreciate the opportunity.



*In the October, 2013 issue of The Atlantic magazine, Amanda Ripley, an educational columnist wrote a well-argued essay, damning the system of venerating sports in high schools across America. Virinchi Kanneganti offers this rebuttal, drawing from his own personal experience of playing an unglamorous position in football through middle school and high school. Virinchi's insights, we hope, will set a few facts straight and motivate aspiring Telugu American athletes out there.*



***Virinchi Kanneganti is the son of Manjulata and Chandra Kanneganti, played Football for CHHS High school and is a graduate of The University of Oklahoma. He is tall, dark, and handsome. He enjoys the musical stylings of Keith Sweat and UGK, the taste of freshly baked chocolate chip cookie, and the movie Belly. He also enjoys long late evening strolls, candlelit dinners, and soft jazz.***



# I'll Take Football Any Day!

*Virinchi Kanneganti*

I started playing football when I was in 7th grade. Initially, I was signed up for gym class, but quickly realized that it was not only a bore, but also that the only people that were in that class were nerds and weird kids. All the cool kids seemed to be playing either basketball or football and that's where I wanted to be. I had no prior interest in sports; my only experience was a coach-pitch little league and shooting hoops in my driveway.

My mother reluctantly agreed to let me play football. She assumed, she had confessed later, that it was a phase I was going through and I would quit or grow to resent it soon. She assumed wrong. That decision sparked a love affair that would eventually last six years. I played the offensive line: a traditionally unglamorous and brutal position. I was sent to play that position because I was a 5'11 7th grader and had no idea how to play football. But it was a position I grew to love. Going out and blocking the opponent so that my teammate could score seemed noble. The high of winning was something that I could just not get enough of. But more than the winning, it was the brotherhood of the team that really kept me playing through high school. As a single child, I didn't really have anyone of my age around me to show me the ropes socially as I came into teens. Being part of the football team really taught me a set of social skills; it taught me how to interact with kids my own age in a mutually beneficial way. It was really good in preparing me for that ultimate social challenge to a teenager - it prepare me for high school.

When I made the transition from middle school to high school, the football got a little less fun and a little more intense. It was football 24/7. After all I played in the greatest state in the United States, Texas, where football was treated more as a religion than a mere sport. In fact, I even had a class period on the regular timetable just for football.Yet, the high school experience taught me some valuable lessons. It taught me about the importance of mental preparation. In high school, practice started at 7 AM; we practiced till 9:30, and then went



to class. Later in the day, we were back in the locker room to watch past game films on our opponents. It was all a planned and regimented preparation for that win. The older I got, the more I appreciated football. It was my great escape from all my problems in high school. Grades and classroom stress would melt away when it was game time. Nothing else in the world mattered except my blocking assignments and the final score. The biggest thing it taught me was to never back out of a challenge. The game of football is emotional and daunting at times but it really shows what you're made of; it teaches you to never give up. Mistakes come and go but as Coach Fanning would say, "The most important play, is the next play." It doesn't matter what mistakes you made, it's about not making those mistakes again and learning from them. I know how clichéd all this sounds but clichés aren't really clichés, because they are universal truths. Sure, it is a rough game. I have had countless nicks and bruises and to this day my right ankle and knee are still weak. But to me it was worth it.

In my experience a lot of Indian families seem to feel that high school sports are a waste of time and money. They view sports as a requirement that could be met with tennis, golf, or any other sport that is less dangerous than football. It is also easy to generalize the sport of American football into a violent, unintelligent, brutal game. However, to do so would be missing the beauty, complexity and elegance of the game. True, the game did not help me get to college or do anything for me career wise, but it did teach me who I am and the greatness that I am capable of, and to me that is priceless.



కథ



# మనం కలిసి చేద్దాం!

## మంథా భానుమతి

“ఎక్కడున్నారు?”

“వచ్చేస్తున్నా.”

“ఎంత సేపట్లో?”

“ఐదు నిముషాల్లో.”

చిన్నగా నిట్టూర్చి నవ్వుకుంది స్వప్న. ఉదయ్‌కి పెద్దసాఫ్ట్‌వేర్ సంస్థలో మంచి బాధ్యత గల ఉద్యోగం. అప్పుడప్పుడూ ఇలా ఆలస్యమవడం తప్పదు, కానీ ఇవ్వాళ్ళ కూడానా?

నాలుగు రోజుల్నుంచీ ఎంత కష్టపడిందీ ఈ సమయం కోసం... ఎంతో అపురూపంగా, ఎన్నటికీ మరచిపోలేని విధంగా తయారుచేసింది. ఇంటినీ, తన మనసునీ.

సోఫాలో అడ్డంగా పడుకుని చుట్టూ చూసింది. ఇల్లంతా చీకటిగా ఉంది. మేడమీద ఎక్కడో పిల్లల గదిలో మాత్రం చిన్నగా వెలుగుతోంది ఒకే ఒక దీపం. దాని వెలుతురు గది దాటి రాదు. ఐదు నిముషాలు అయిపోయింది. దూరంగా వంటింట్లో ఉన్న గడియారం పన్నెండుసార్లు సన్నగా కూసింది.

అంతకు ముందు ఒక నెలనుంచీ, అనేక రకాల దుకాణాలు తిరిగి, ఇంటికి కావలసిన వస్తువులన్నీ కొనుక్కొచ్చింది. కిటికీలకి తెరలు, సోఫాలకి కవర్లు... ఇంకో రోజు టివీ, మరుసటిరోజు డిజైనర్ టైలర్ దగ్గరికి వెళ్లి తనకి నచ్చిన డిజైన్ ఎంపిక చేసుకుని కుట్టించింది. ఉదయ్‌కి ఇష్టమయిన పెయింటింగ్స్ గోడలకి తగిలించింది. మొత్తం ఇంటి స్వరూపమే మార్చేసింది.

పొద్దున్న ఉదయ్ వదిలి వెళ్ళిన ఇంటికీ ఇప్పటి ఇంటికీ పోలికే లేదు. ఇదివరకటి ఉదయ్‌కీ, ఇప్పటి ఉదయ్‌కీ పోలిక లేనట్లే.

ఉదయ్ ముప్ఫయ్యయిదవ పుట్టిన్రోజు ఎప్పుడూ చెయ్యని విధంగా చెయ్యాలని... పైగా అతనికి తెలియకుండా...





డా. మంథా భానుమతి. విశ్రాంత, ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయిని. రాసిన నవలలు- 12, అందులో నాలుగు బహుమతులు గెల్చుకున్నాయి. కథలు సుమారు 40. అందులో కొన్ని బహుమతులు గెల్చుకున్నాయి. నివాసం- హైదరాబాద్, ఇండియా.

ఇంట్లోకి వస్తూనే అతను తలుపు తియ్యగానే ఇల్లంతా దేదీప్య మానంగా వెలిగిపోయేలాగ ఎలెక్ట్రానిక్ స్విచ్ పెట్టించింది. అదే సమయానికి పిల్లలు లేచి వచ్చేలాగ వాళ్ళ గదిలో అలారం మోగేలా. తొందరగా పడుకోమని, కొత్తబట్టలు కట్టి, వాటితోనే నిద్రపోమని వాళ్ళని తయారుచేసింది. ఏడేళ్ళ సుస్మిత, మూడేళ్ళ సుజయ్ హుషారుగా ఎప్పు డెప్పుడు నాన్నని విష్ చేద్దామా అని ఆదుర్దాతో ఎదురుచూస్తూ నిద్ర కాగలేక తమ గదిలోకి వెళ్ళారు.

ఉలిక్కిపడి లేచింది స్వప్న. వీధి తలుపు కొడుతున్నారెవరో. బెల్ మోగిస్తే తను వెళ్లి తలుపుతీస్తుందేమోనని రసభంగం అవకుండా బెల్లు ఆఫ్ చేసేసింది. ఉదయ్ తనంత తను తలుపుతీసుకుని వస్తేనే కదా సర్ప్రైజ్ అనుకున్నట్లు జరిగేది!

టైమ్ చూసింది. రెండు దాటింది. ఏమైపోయాడు ఉదయ్? ఐదు నిముషాల్లో అన్నాడు. తాళం తీసుకుని లోపలికి రావచ్చు కదా ఇప్పుడైనా!

అలా బద్ధకంగా ఉండిపోయింది. తనే వచ్చి, ఏర్పాట్లుచూసి ఆశ్చర్యపోయి, ఉత్సాహంతో దగ్గరగా వచ్చి... తలపుకే బుగ్గలెర్రబడ్డాయి.

మళ్ళీ దడదడా తలుపు చప్పుడు. ఇంక తప్పదనుకొని, లేచి తలుపు తీసింది. తీసింది తీసినట్లే అలా నిలబడిపోయింది. తలుపు తెరవగానే ఇల్లంతా రంగు రంగుల కాంతులు.. వెలిగి ఆరే బల్బులు.. బెలూన్లు. ఎదురుగా మెట్లమీద కనిపించేలా... 'హేపీ బర్త్ డే డాడీ!' అని పెద్ద అక్షరాలతో రాసిన బానర్..

అంతలో సుస్మిత, సుజయ్ పరుగెత్తుకుంటూ మెట్లు దిగి వచ్చి, అమ్మ వెనుకే నిలబడిపోయారు, నోట్లో మాటలు నోట్లోనే ఉండగా!

"సియాటిల్ పోలీస్ డిపార్ట్మెంట్, మేమ్! లోపలికి రావచ్చా?"

ముగ్గురు తెల్లవారు గుమ్మానికవతల. పోలీసువారని వేసుకున్న యూనిఫారాలు, ఛాతీ మీది బేడ్జీలు చెప్పకనే చెబుతున్నాయి.

పక్కకి జరిగింది స్వప్న, గుండె దడదడలాడుతుండగా.

లోపలి అలంకరణంతా చూస్తూ, తళతళా మెరిసిపోతున్న ఇంటిని చూస్తూ, కొత్త వాసన వేస్తున్న సోఫాల మీద కూర్చున్నారు ముగ్గురూ. స్వప్న తలుపు దగ్గరే నిలబడిపోయింది, పిల్లలిద్దరూ అమ్మ వెనకాల నక్కి బిత్తరచూపులు చూస్తుండగా.

"మేమ్! మీరిలా వచ్చి కూర్చుంటారా?" కొంచెం లావుగా ఉన్న బట్టతలతను పిలిచాడు.

స్వప్న మనసు కీడు శంకించింది. నీరసంగా కాళ్ళీడుస్తూ సోఫాలో కూలబడింది.

"నా పేరు జాన్, పోలీస్ డిపార్ట్మెంట్.. ఉదయ్వర్మగారు..."

"యాక్సిడెంటా?" రాత్రి ఇంటికి వస్తుంటే... చీకట్లో ఏమైనా... అయినా ఇంతమంది పోలీసులెందుకు వస్తారు?

"కాదు మేమ్! సూయిసైడ్."

స్వప్న కళ్ళార్పకుండా చూస్తుండిపోయింది.

"ఆత్మహత్య చేసుకుంటున్నట్లుగా 911కి మెస్సేజ్ ఇచ్చి, వారి ఆఫీస్ బిల్డింగ్లో బాల్కనీ నుంచి దూకేశారు. ఆరంతస్థులు."

"ఎప్పుడు జరిగింది?"

"రాత్రి పన్నెండుకి."

"అంటే ఐదునిముషాల్లో..."

అయోమయంగా చూశాడు ఆఫీసర్.

"అంటే... సరిగ్గా ఐదునిముషాల్లో ఇంటికొస్తున్నానని చెప్పారు. అప్పటికే ప్లాన్ వేసుకుని ఉన్నారన్నమాట."

"ప్లాన్ దేనికి మేమ్?"

"అదే... ఆత్మహత్యకి."

★ ★ ★

సరిగ్గా సంవత్సరం క్రితం...

ఆఫీస్ నుంచి వస్తూనే తలనొప్పిగా ఉందంటూ మంచం మీద వాలిపోయాడు ఉదయ్. పిల్లలిద్దర్నీ చెరో పక్కనా పడుకోబెట్టుకుని హత్తుకున్నాడు.

"ఏమయింది ఉదయ్?" స్వప్న ఉదయ్ నుదుటి మీద చెయ్యి వేసి అడిగింది లాలనగా. వెంటనే ఆమె నడుముని పెనవేసుకుని బోర్లా పడుక్కుని వెక్కివెక్కి ఏడవసాగాడు. పిల్లలు బెదిరిపోయి, మంచం దిగి దూరంగా నిలుచుని చూడసాగారు.

"ఆఫీసులో ఏదైనా సమస్యా?" స్వప్న, పక్కనే కూర్చుని తల నిమురుతూ, పిల్లల్ని బైటికి వెళ్ళమని సైగ చేసింది. కళ్ళ నిండా నీళ్ళతో, వెనక్కి తిరిగి తిరిగి చూస్తూ వెళ్ళిపోయారు వాళ్ళు.

తల అడ్డంగా ఊపాడు ఉదయ్. కాసేపు అలానే ఏడవనిచ్చింది. ఎంతో సంయమనంతో ఉంటాడు ఉదయ్. ఎప్పుడూ ఎవరి మీదా కోపగించుకోవడం చూడలేదు. పిల్లలతో సరదాగా, తనమీద ప్రేమతో ఉంటాడు. మంచి చదువు, పెద్ద ఉద్యోగం. ఆర్థిక సమస్యలేమీ లేవు. చాలా హాయిగా సాగిపోతోంది జీవితం.

"స్వప్నా!" రెండు చేతులతో తల గట్టిగా పట్టుకుని పిలిచాడు దీనంగా. అతని చూపు మనసుని కలచివేసింది స్వప్నకి.

"ఏమయింది ఉదయ్?"

"నాకు చచ్చిపోవాలనుంది స్వప్నా! తలంతా పగిలిపోతున్నట్లుంది. మెడ వెనుకవైపు నుంచి తలలోకి వేడిగా పొగలొస్తున్నట్లుంది. ఏంటో చాలా దుఃఖంగా ఉంది."

"ఉండు... డాక్టర్ దగ్గరకు వెళ్దాం. అపాయింట్మెంట్ తీసు కుంటాను ఇప్పుడే..." లేవబోయింది.

"వద్దొద్దు. నన్నొదిలి ఎక్కడికీ వెళ్ళొద్దు." గట్టిగా పట్టేసుకుని స్వప్న చేతిని నుదుటి మీద పెట్టుకున్నాడు. వేడిగా తగిలింది. ఏం చెయ్యాలో తోచక భయం వేసింది స్వప్నకి. ఎవరికైనా ఫోన్ చేద్దామన్నా కదలనియ్యడం లేదు ఉదయ్. అలా అరగంట పైన గడిచింది. చేతులు, కాళ్లు తిమ్మిరెక్కిపోయాయి.

అంతలో మెట్ల మీద ఎవరో వస్తున్న శబ్దం... ఉదయ్ చేతులు తప్పించబోయింది. ఊహూ... వల్ల కాలేదు. నిస్సహాయంగా అలాగే కూర్చుండిపోయింది. తన ఒళ్ళో అతని తల, రెండు చేతులూ అతని చేతుల్లో పెనవేసి..

ఎవరో ఆ వచ్చేది... ఏమనుకుంటారో తమని అలా చూసి...

"సుస్మితా!" పిలిచాననుకుంది. కానీ తనకి కూడా భయోద్వేగాలతో గొంతు పెగల్లేదు.

"స్వప్నా! ఏమయింది?" స్వప్న స్నేహితురాలు, డాక్టర్ విజయ గబగబా వచ్చి, చనువుగా ఉదయ్ చెయ్యి పట్టుకుంది.

"బాగానే ఉందే... జ్వరం ఏమీలేదు. నువ్వు లే... చూస్తాను." నిద్రలోకి జారుకున్న ఉదయ్‌ని ఇద్దరూ కలిసి వెల్లకిల్లా తిప్పారు. ఆతను ఏం జరుగుతోందో పట్టించుకోకుండా అలాగే దీర్ఘంగా ఊపిరి పీలుస్తూ నిద్రలో ఉండిపోయాడు.

స్వప్నకి తల మీది నుంచి పెద్ద భారం తీసేసినట్లు అనిపించింది. ఆపదలో ఆత్మీయుల తోడ్పాటు అమృతపానం కంటే బలాన్నిస్తుంది.

"నీకు ఎలా తెలిసింది?" ఎలాగో గొంతు పెగల్చుకుని అంది.

"సుస్మిత ఫోన్ చేసింది. దానికి ఎమెర్జెన్సీలో నన్ను పిలవమని స్కూల్ డైరీలో నా నంబరు ఇచ్చాం గుర్తుందా? భయపడిపోయి ఏడుస్తూ ఫోన్ చేసింది డాడీ ఏడుస్తున్నారని. పైగా ఎమెర్జెన్సీ అత్తా అంటూ..." స్టెతోస్కోప్ పెట్టి పరీక్ష చేశాక అంది విజయ. అంత విపత్కర పరిస్థితి లోను స్వప్నకి హృదయం ద్రవించినట్లయింది. కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"చిన్నపిల్లలనుకుంటాం కానీ వాళ్ళు ఒక్కోసారి వామనావతారం ఎత్తుతారు," స్వప్న ఉద్వేగాన్ని చూసి అంది విజయ.

"ఇప్పుడు నిద్రపోతున్నాడు కదా! రేప్పొద్దున్న హాస్పిటల్‌కి తీసు కెళ్దాం. ఒక్కదానివీ ఉండగలవా."

"నేను చూసుకోగలను విజయా!"

"మళ్లీ అటాక్ వస్తే అంబులెన్స్ పిలిచి మా హాస్పిటల్‌కి తీసు కెళ్లు. నాకు ఫోన్ చెయ్యి."

అప్పట్నుంచీ ఆరునెలలు... తమ జీవితాల్లోకి ఒక సునామీ వచ్చినట్లు అనిపించింది స్వప్నకి. ఉదయ్‌కి డిప్రెషన్ చాలా తీవ్రస్థాయిలో ఉంది. అప్పటివరకూ సూచనామాత్రంగానైనా తెలియలేదు. ఉండేది విదేశంలో... అమ్మానాన్నలకి, అత్తామామలకి దూరంగా. విజయవంటి స్నేహితులు ఆదుకోవడంతో తట్టుకోగలిగింది.

ఆఫీస్‌కి వెళ్ళగలిగే స్థితిలో లేడు.

"ఫామిలీలో ఎవరికైనా ఉందా?" ఒక నెల అయ్యాక సైకియాట్రిస్ట్ అడిగిన ప్రశ్నకి స్వప్న దగ్గర జవాబు లేదు. అత్తామామల్ని అడుగుతే... ఏమనుకుంటారో... ధైర్యం చెయ్యలేకపోయింది. ఉంటే మాత్రం ఇప్పుడు చెయ్యగలిగిందేమైనా ఉందా? పైగా ఇది వంశపారంపర్యంగా వస్తుందని ఏమైనా నిర్ధారణ ఉందా?

"అలా అని చెప్పలేం కానీ... జెనెటిక్ హిస్టరీ ఉంటే వచ్చే ఛాన్సెస్ ఎక్కువ. ఏదయినా ట్రీట్‌మెంట్ ఒక్కటే... సాధ్యమయినంత వరకూ మందులతో తగ్గించేలా చూస్తాం. వర్మగారికి తగ్గిపోతుంది. మీరు కొన్నాళ్ళు జాగ్రత్తగా వాచ్ చెయ్యాలి," స్వప్న అడిగిన అన్ని ప్రశ్నలకి డాక్టర్ ఇచ్చిన జవాబు అదే.

రోజుకి ఇరవై నాలుగుగంటలు ఒకర్ని కనిపెట్టుకుని ఉండడం ఎవరికైనా సాధ్యమేనా?

స్వప్న సర్వశక్తులూ కూడగట్టుకుని నిలబడింది. ఉదయ్ ఆఫీసు వాళ్ళ సహకారం బాగానే ఉంది. మూడు నెలలు పూర్తి జీతం ఇచ్చారు. మెడికల్ ఇన్‌స్యూరెన్స్ కూడా పూర్తిగా కవర్ చేసింది. ఆర్థికమైన ఇబ్బందులు కూడా ఉంటే మరీ కష్టమైపోయేది. భౌతికమైన అనారోగ్యం కంటే మానసిక మాంద్య బాధితులను చూసుకోవడం చాలా కష్టం. కొంతలో కొంత నయం... ఉదయ్‌కి కోపం వచ్చేదికాదు... కానీ దుఃఖం వచ్చినప్పుడు స్వప్నని ఎక్కడికీ కదలనివ్వడు. చేతుల్ని ఉడుంపట్టు పట్టేసి వదలడు. స్వప్న ఓపిగ్గా అలాగే కూర్చుని అతను సాధారణస్థితికి వచ్చే వరకూ, అనునయిస్తూ ఉండేది. నుదుటి మీద చల్లని చేత్తో మృదువుగా రాస్తూ!

పాప సుస్మిత వయసుకి మించి, పరిస్థితులను అర్థం చేసు కుంటోంది. ఉదయ్‌కి అటాక్ వచ్చినప్పుడు తమ్ముడిని అక్కడ్నుంచి దూరంగా తీసుకెళ్ళిపోతుంది. వాడికి కావలసినవన్నీ తనే సమకూరుస్తుంది. ఇదివరకు సినిమాల్లో ఆ విధంగా చూపిస్తే అతిగా చేస్తున్నారనుకునేది స్వప్న.

"సందర్భోచితంగా ప్రవర్తించడం కూడా కష్టాలు కలిగించిన విధే నేర్పిస్తుందేమో!" ఇప్పుడు అనుభవంలోకి వచ్చాక... ఒక్కోసారి తనకి కూడా పొద్దున్నే సీరియల్ తీసుకొచ్చే తన చిట్టితల్లిని చూసి అనుకుంది.

కానీ, అర్ధరాత్రి, నిశ్శబ్ద నిశీధిలో, చుక్కలే దిక్కుగా కిటికీలోంచి ఆకాశం కేసి చూస్తూ నిస్సహాయతతో ఏడుస్తుంది, కళ్ళలో నీరింకి పోయే వరకూ.

"స్వప్నా! మీ అమ్మగారికో, అత్తగారికో చెప్పి పిలిపించుకో కూడదూ? నీకు సహాయంగా ఉంటారు. పిల్లల్ని చూసుకుంటారు. అసలు వాళ్ళకి చెప్పావా?" డాక్టర్ విజయ అడిగిందొకసారి.

"లేదు. వాళ్ళనెందుకు బాధపెట్టడం ఈ వయసులో. పైగా ఇదేమీ చెప్తే అర్థమయ్యే జబ్బు కూడా కాదు. కానీ ఎందుకొస్తుంది విజయా? ఉదయ్ కెందుకు వచ్చింది? అతనికేం లోటని? జాతకాలు అవీ చూసే చేశారు మా పెళ్లి. మా ఇద్దరికీ బాగా మాచ్ అయిందిట."

"జాతకాలకి, జబ్బులకీ లింకేముంటుంది. ఇదొక రకమైన డిప్రెషన్. 'సూయిసైడల్ ఐడియేషన్' అంటారు. ఇది రెండు రకాలు. ఒకటి ఎండోజినస్. కారణమేమిటో తెలియనిది. ఉదయ్ కేసు ఇదే. ఇంకొకటి రియాక్టివ్. ఏదైనా కారణం, తలకి దెబ్బ తగలడం, జబ్బుతో బాధపడుతుండడం, ఏదైనా తట్టుకోలేని విషాద సంఘటన జరగడం వంటివి ఉంటే వచ్చేది. ఏ రకమైనా ఉద్వేగానికి సంబంధించినదే. ఈ మధ్యనే మెదడులో కొన్ని రసాయనాలు తక్కువగా ఉత్పత్తి అవడం వల్ల వస్తుందని కనుక్కున్నారు. ఏ మందులు వాడాలి అనేది ఆ సైకియాట్రిస్ట్ అనుభవంతో తెలుసుకుని నిర్ణయిస్తారు.

ఉదయ్‌ని చూస్తున్న డాక్టర్ చాలా అనుభవం ఉన్నవాడు. ఉదయ్ ఇప్పటికే అతని చికిత్సకి బాగా స్పందిస్తున్నాడు. త్వరలో ఆఫీస్‌కి కూడా వెళ్ళగలుగుతాడు. ఇంతకీ మీ వాళ్ళకి...

"చెప్పద్దనుకుంటున్నాను విజయా! ఉదయ్ పేరెంట్స్ అయితే చాలా పెద్దవాళ్ళు. ఇక్కడికి ప్రయాణం చేసి రాగలిగిన స్థితిలో లేరు. వాళ్ళే అక్కడ ఇరవై నాలుగు గంటలూ ఇంట్లో ఉండే ఇద్దరు పనివాళ్ళతో కాలక్షేపం చేస్తున్నారు. ఒకవేళ కష్టపడి వచ్చినా ఇక్కడ ఎలా మానేజ్ చెయ్యడం? చూస్తున్నావు కదా... నాకు జాబ్, ఇల్లు, పిల్లలు... ఉదయ్‌ని చూసుకోవడం సరిపోతోంది. అక్కడికీ పాప సుస్మిత చాలా..." గొంతులో ఏదో అడ్డుపడ్డట్లయి ఆగిపోయింది.

విజయ అర్థం చేసుకున్నట్లుగా తలూపింది.

"ఇంక మా అమ్మానాన్నా... తట్టుకోగలరంటావా? చూద్దాం. తగ్గుతోంది కదా! ఇప్పుడు నెల పైన అయింది అటాక్ వచ్చి. మనిషి కూడా బాగా తేటగా కనిపిస్తున్నాడు. కాకపోతే చాలా స్తబ్దుగా అయిపోయాడు. ఇదివరకటి హుషారు, సెన్స్ ఆఫ్ హ్యూమర్ పోయాయి. అన్ని పనులూ చేస్తున్నాడుకానీ తప్పనిసరిగా చెయ్యాలి కనుక..." నీరసంగా నవ్వింది స్వప్న.

"అది మందుల మూలానే. జనరల్‌గా ఆలోచనలనీ, ఆవేశాన్నీ తగ్గిస్తాయి. నెమ్మదిగా డోస్ తగ్గించి మళ్ళీ సహజంగా ఉండేట్టు చెయ్యడానికి ప్రయత్నిస్తారు. కొన్ని రోజులు నువ్వే ఆఫీస్‌కి దింపి తీసుకురా. ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళనియ్యకు."

విజయ చెప్పినట్లే తప్పటడుగులు వేస్తున్న పాపడిని చూసుకున్నట్లు చూసుకున్నారు స్వప్నా, సుస్మితా కూడా. కొద్ది నెలల్లో బాగా తేరుకున్నాడు ఉదయ్. పదినెలలు దాటేసరికి మామూలు ఉదయ్ అయిపోయాడు. తనంతట తానే ఆఫీస్‌కి వెళ్లి రాగలుగుతున్నాడు. అటాక్ వచ్చి ఆరునెలలు అయింది. అయితే మందులు పూర్తిగా మానలేదు. కొత్తరకం మందులు ఏవో బాగా పని చేస్తున్నాయని మందులు మార్చారు. డోస్ కూడా తగ్గించారు.

కానీ ఉదయ్ ఆలోచనల్లో మార్పులు ఎవరూ కనిపెట్టలేకపోయారు. చివరికి ఆ క్షణం వరకూ అతను కూడా! అతని ప్రవర్తన అంత బాగా, చాలా మామూలుగా ఉంది మరి! అందుకనే అతని పుట్టినరోజు ఎప్పుడూ చెయ్యని విధంగా చెయ్యాలని... ఎంత కష్టపడింది...

★ ★ ★

"మేమ్!" పోలీస్ ఆఫీసర్ జాన్ పిలిచాడు.

శూన్యంలోకి చూస్తున్నట్లు చూసింది స్వప్న.

"ఎవరికైనా ఇన్ఫార్మ్ చేస్తారా? ఫార్మాలిటీస్ పూర్తి చెయ్యాలి కదా! మీరు రావలసి ఉంటుంది."

తేరుకుని, విజయ నంబర్ డయల్ చేసి జాన్ చేతికి ఇచ్చింది.

ఆ తరువాత అన్నీ కలలోలాగ జరిగిపోయాయి.

"మాకు కడుపుకోత రాసుంటే నువ్వేం చేస్తావమ్మా! యముడితో దెబ్బలాడలేవు కదా?"

అని ఫోనులోనే ఓదార్చారు అత్తమామలు. వారి సంస్కారాన్ని మెచ్చుకోకుండా ఉండలేకపోయింది స్వప్న.

"కొన్నాళ్ళయ్యాక పిల్లల్ని తీసుకొని వస్తాను మామయ్యా!"

"నీకు ఎప్పుడు రావాలనిపిస్తే అప్పుడు వచ్చెయ్యమ్మా! ఇది నీ ఇల్లు. ఆరోగ్యం జాగ్రత్త. ఒక్కదానివీ పిల్లల్ని ఎలా పెంచుతావో! ఆ భగవంతుడే కాచుకోవాలి. మేం ఏదైనా చెయ్యగలిగే స్థితిలో లేము. మీ అమ్మానాన్నల్ని పిలిపించుకో!"

అమ్మా, నాన్న వచ్చి, కొండంత దుఃఖాన్ని కడుపులో దాచుకుని, కూతురికి ధైర్యం చెప్తూ, మనవల్ని చూస్తూ ఆర్నెల్లు ఉన్నారు. వాళ్ళకీ వయసుతో వచ్చే రుగ్మతలన్నీ వచ్చాయి. ఎవరి ఇంట్లో వారికి సదుపాయంగా, అందుబాటుగా ఉంటుంది.

"అమ్మా! ఇంటికొచ్చెయ్యకూడదూ... మేమంతా ఉంటా మక్కడ..." వెళ్ళేటప్పుడు బ్రతిమాలారు.

"లేదమ్మా! ఇక్కడ మంచి ఉద్యోగం ఉంది నాకు. పిల్లల చదువులు, స్కూల్స్ అలవాటయిపోయాయి. స్నేహితుల అండ ఉంది. ఎప్పుడు ఉండలేననుకుంటే అప్పుడు వచ్చేస్తా. ప్రామిస్."

★ ★ ★

ఆహ్లాదంగా ఉంది వేసంగి సాయంత్రం. స్వప్న, విజయ పార్క్‌లో బెంచీ మీద కూర్చున్నారు, సూర్యాస్తమయాన్ని చూస్తూ. ఎర్రని ఎండ మొహం మీద పడుతుంటే కళ్ళు చికిలించి చూస్తున్నారు.

సుస్మిత స్నేహితులతో కలిసి ఉయ్యాలా ఊగుతోంది. నాలుగేళ్ళ సుజయ్ మూడుచక్రాల చిన్న స్కూటర్ మీద తిరుగుతున్నాడు. ఉన్నట్లుండి ఝామ్మని స్కూటర్ మీదొచ్చి ఆగి, స్కూటర్ని కింద పడేసి పక్కన కూర్చున్నాడు, చిన్ని చేతులతో దాని చక్రం తిప్పుతూ.

"ఏం చేస్తున్నావు సుజయ్?" విజయ అడిగింది.

"దీన్ని ఫిక్స్ చేస్తున్నా. సరిగ్గా తిరగడం లేదు. నేను, మా డాడీ చేసేవాళ్ళం ఇదివరకు. ఇప్పుడు డాడీ డెడ్ కదా... నేనొక్కడ్నే చేసుకోవాలి!"

స్థాణువై పోయిన విజయ, స్వప్నకేసి చూసింది ఆందోళనగా.

అప్పుడు...

స్వప్న నవ్వింది. నవ్వుతూనే లేచి సుజయ్ పక్కన కింద కూర్చుంది.

"మనిద్దరం కలిసి చేద్దాం కన్నా! ఎలా ఫిక్స్ చెయ్యాలో... నేనున్నాగా!"

"మమ్మా! వాట్ హాపెన్డ్? నేనూ వస్తున్నా!" సుస్మిత పరుగెత్తుకుంటూ వచ్చి అమ్మ భుజాల మీద వాలిపోయింది.

"ఎంత నిబ్బరంగా నిలబడ్డారు పరిస్థితుల నెదుర్కొని..." అనుకుంటూ విజయ ముగ్గుర్నీ చూస్తూ ఉండిపోయింది.








# Child-Employer Meeting

*Bhavana Bhattiprolu*

*Every 6 months or so, parents mentally prepare themselves to visit their children's school for the dreaded PTM - the Parent-Teacher Meeting. They receive mostly complaints and occasionally a few compliments about their child, and also the child's report card. If the roles are reversed- if a teenager has to meet her parents' bosses to review their performance at work, what happens? Welcome to CEM - the Child-Employer Meeting.*



"Priya! Wake up! It's already 8. You need to be there in an hour," I heard my father yell.

"Need to be where?" I said in a sleepy monotone.

"What? You don't remember? How could you forget such an important thing? I told you last week. The CEMs are today. Please get ready quickly!" my dad pleaded.

"Okay, okay. I'm getting up," I said sulkily.

Both my parents work in the Silicon Valley. I have to go to both my parents' offices and meet their bosses to review their performance. Frankly, I don't get it. They hire these big shot Stanford or Berkeley MBA's to be managers. Then why do they need a teenager like me to come and check on my parents' work? But it's a duty every child with working parents has to fulfill.

I hate CEMs. There are usually long lines outside both offices and I have to wait patiently, only to hear the same old positive reviews. You see, both my parents are star performers on their teams and always end up getting an 'A' in every evaluation area. I attend these annual shows just not to disappoint them. They seem to value this encouragement from me.

